ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

సంపుటి 6 | సంచిక : 250 | పేజీలు : 8 | వెల : రూ.4/- | 12-12-2022

Circulated at : Hyderabad Rangareddy Nalgonda MahaboobNagar Medak Khammam Karimnagar Warangal Nizamabad Adilabad



## ఏడున్నర గంటల పాటు..

ఉదయం 11 నుంచి సాయంత్రం 6.30 వరకూ..

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో
టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సీబీఐ విచారణ

ఐదుగురు సభ్యుల సీబీఐ బృందం ఆమెపై ప్రశ్నల వర్షం

లిక్కర్ కేసు నిందితుల స్టేట్‌మెంట్ ఆధారంగా సీబీఐ విచారణ

170 సెల్‌ఫోన్లు ధ్వంసం చేశారనే
ఆరోపణలపై సీబీఐ విచారణ

వివరాలు 2 లో..

### తెలంగాణలో పోటీకి

## జనసేన సై..

### 32 నియోజకవర్గాలకు కార్యనిర్వాహకుల నియామకం

రానున్న అసెంబ్లి ఎన్నికల్లో తెలంగాణలోనూ పోటీ చేసేందుకు జనసేన పార్టీ సిద్ధమవుతోంది. తెలంగాణలో పోటీ చేసేందుకు ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గం ముమ్మర కసరత్తు చేస్తోంది. తెలంగాణలో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఇటీవల ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జనసేన తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి నేమూరి శంకర్‌గౌడ్ కసరత్తు మొదలు పెట్టారు. ప్రస్తుతానికి తెలంగాణలోని 32 నియోజకవర్గాలకు కార్యనిర్వాహకులను ఎంపిక చేసినట్లు స్పష్టం చేశారు. వీరంతా వారికి కేటాయించిన నియోజకవర్గాల్లో పర్యటించి నివేఇక అందజేస్తారని, ఆ నివేదిక ఆధారంగా ఆయా నియోజకవర్గాల్లో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటిస్తామన్నారు.రానున్న ఎన్నికల్లో తెలంగాణలోనూ జనసేన పోటీ చేయనుందని

వివరాలు 2 లో..



### హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా

## సుఖ్వీందర్ సింగ్ సుఖు ప్రమాణ స్వీకారం

**సిమ్లా :** కాంగ్రెస్ నేత సుఖ్వీందర్ సింగ్ సుఖు ఆదివారం హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఉప ముఖ్యమంత్రిగా ఆ పార్టీ నేత ముఖేశ్ అగ్నిహెూత్రి ప్రమాణ స్వీకారం చేశారు. సుఖు రాష్ట్ర పీసీసీ చీఫ్‌గా గతంలో పని చేశారు. అగ్నిహెూత్రి గతంలో శాసన సభలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు.సిమ్లాలోని రిడ్జ్‌లో జరిగిన ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,

వివరాలు 2 లో..



## బీఆర్ఎస్ ఢిల్లీ కార్యాలయం సిద్ధం..

### - 14న ప్రారంభోత్సవ ముహూర్తం

**న్యూఢిల్లీ,** భారత రాష్ట్ర సమితిగా మారిన తెలంగాణ రాష్ట్ర సమితి ఇక హస్తిన నుంచి కార్యాకలాపాలు ప్రారంభించనుంది. ఈ మేరకు ఆ పార్టీ ఢిల్లీలో కార్యాలయాన్ని ప్రారంభించేందుకు అన్నీ సిద్ధం చేసుకుంది. ఢిల్లీలోని ఎస్పీ మార్గ్‌లో అద్దెకు తీసుకున్న పార్టీ కార్యాలయ భవనంలో మరమ్మత్తు పనులు, మార్పులు చేర్పులు పూర్తిచేశారు. ఈ నెల 14న ఈ కార్యాలయాన్ని ప్రారంభించి హస్తిన నుంచి పార్టీ కార్యాకలాపాలు

వివరాలు 2 లో..



## పీటీ ఉష
## సరికొత్త రికార్డు..



2



## రష్యా నుంచే అధిక చమురు..

### ఆంక్షలున్నా కొనసాగుతున్న దిగుమతులు

మన దేశానికి రష్యా నుంచే అత్యధికంగా చమురు సరఫరా అవుతోంది. వరసగా రెండో నెల నవంబర్‌లోనూ రష్యా మన దేశానికి అతి పెద్ద సరఫరాదారుగా నిలిచింది. ప్రపంచ దేశాల మధ్య చమురు సరఫరా వివరాలను వెల్లడించే వోర్టెక్సా ప్రకారం సౌదీ అరేబియా, ఇరాక్ స్థానాలను రష్యా అధిగమించింది. 2022 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్ చమురు దిగుమతుల్లో రష్యా వాటా 0.2 శాతం మాత్రమే ఉంది. అక్టోబర్‌లో రోజుకు 9,35,556 బారెల్స్ చమురును భారత్‌కు రష్యా సరఫరా చేసింది . నవంబర్‌లోనూ రోజుకు 9,09,403 బారెల్స్ చమురును మన దేశానికి సరఫరా చేసింది. నవంబర్ నెలలో మన దేశం దిగుమతి చేసుకున్న మొత్తం చమురులో 5వ వంతు రష్యా నుంచే వచ్చింది. ఇరాక్ నుంచి రోజుకు 8,61,461 బారెల్స్, సౌదీ అరేబియా నుంచి 5,70,922 బారెల్స్, అమెరికా

వివరాలు 2 లో..

## జనవరి 27 నుంచి 31 వరకు పీఠం వార్షికోత్సవం..

### తెలంగాణ గవర్నర్‌కు విశాఖ శారదాపీఠం ఆహ్వానం



2

### ఎయిర్ ఇండియాకు

## 500 కొత్త విమానాలు

ఎయిర్ ఇండియా భారీ సంఖ్యలో కొత్త విమానాలను సమకూర్చుకోనుంది. 500 కొత్త విమానాల కొనుగోలుకు సంబందించి బోయింగ్, ఎయిర్‌బస్ సంస్థలకు ఆర్డర్ ఇవ్వనుంది. ఈ డీల్ తుది దశలో ఉందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఎయిర్ ఇండియా 400 వరకు చిన్న విమానాలు, 100కు పైగా పెద్ద విమానాలు ఉన్నాయని ఈ వర్గాలు త ఎయిర్ ఇండియా సమకూర్చుకోనున్న కొత్త విమానాల్లో

వివరాలు 2 లో..



## ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సీబీఐ విచారణ



**హైదరాబాద్:** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సీబీఐ విచారణ ముగిసింది. సీబీఐ అధికారులు ఆమెను ఏడున్నర గంటల పాటు సుదీర్ఘంగా విచారించారు. ఐదుగురు సభ్యుల సీబీఐ బృందం ఆమెపై ప్రశ్నల వర్షం కురిపించింది. లిక్కర్ కేసు నిందితుల స్టేట్‌మెంట్ ఆధారంగా సీబీఐ విచారణ సాగింది. అమిత్ అరోరా స్టేట్‌మెంట్ ఆధారంగా కవితను సీబీఐ ప్రశ్నించినట్లు సమాచారం. సిసోడియా, అరోరా, అభిషేక్ విషయంలో ఎక్కువగా ఆమెను సీబీఐ ప్రశ్నించినట్లు తెలిసింది. 170 సెల్‌ఫోన్లు ధ్వంసం చేశారనే ఆరోపణలపై సీబీఐ విచారణ సాగింది.

ఎమ్మెల్సీ కవిత గతంలో వాడిన సెల్‌ఫోన్ల వివరాలపై సీబీఐ ఆరా తీసినట్లు సమాచారం. కవిత స్టేట్‌మెంట్‌ను సీబీఐ బృందం రికార్డు చేసింది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో కవిత, శరత్, ఢిల్లీ ఎక్సైజ్ మంత్రిగా ఉన్న డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా తదితరులు తమ సెల్‌ఫోన్లను తరచూ మార్చారని ఈడీ కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో ఇప్పటికే పేర్కొంది. ఆ తర్వాత ఆ ఫోన్లలో కొన్నింటిని ధ్వంసం చేసినట్లు.. ఈ 170 ఫోన్ల విలువ రూ.1.30 కోట్ల దాకా ఉంటుందని వివరించింది."అమిత్ అరోరా ఒక్కడే తన ఫోన్లను 11 సార్లు మార్చారు. కవిత 6209999999 నంబరున్న ఫోన్‌ను 2021 డిసెంబరు 25 నుంచి 2022 ఏప్రిల్ 4 వరకు ఆరు సార్లు మార్చారు. 8985699999 నంబరు ఉన్న ఫోన్‌ను 2021 సెప్టెంబరు 1 నుంచి 2022 ఆగస్టు 22 వరకు నాలుగు సార్లు మార్చారు. సూదిని సృజన్ రెడ్డి 9000008288 నంబరు గల ఫోన్‌ను మూడు సార్లు.. శరత్ తన ఫోన్‌ను 9 సార్లు మార్చారు. అభిషేక్ 9524567789 నంబరు గల ఫోన్‌ను ఐదుసార్లు, ఆడిటర్ గోరంట్ల బుచ్చిబాబు 9849039635 నంబరు గల ఫోన్‌ను ఆరు సార్లు, ఆంధ్రప్రభ ఎండీ ముత్తా గౌతమ్ 9873900090 నంబరు కలిగిన ఫోన్‌ను ఐదుసార్లు మార్చారు. మనీశ్ సిసోడియా, ఢిల్లీ రవాణా మంత్రి కైలాష్ గెహ్లాత్, సమీర్ మహేంద్రుతోపాటు మొత్తం 36 మంది ఫోన్ల మార్చారు. వీరిలో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ పీఏ కూడా ఉన్నారు"అని వెల్లడించింది.

**ఈ కేసు గురించి ఈడీ ఏం చెప్పిందంటే..**

ఢిల్లీ ప్రభుత్వానికి నష్టం కలిగే విధంగా.. అక్రమంగా ఆర్జించేలా ఆప్ నేతలు లిక్కర్ పాలసీని రూపొందించారు. అందులో భాగంగానే సౌత్‌గ్రూప్ కంపెనీ నుంచి ఆప్ నేతలకు కనీసం రూ.100 కోట్ల ముడుపులు అందాయి. ఈ కంపెనీని నియంత్రిస్తున్న వారిలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, శరత్, మాగుంట, మరికొందరు ఉన్నారు. మనీలాండరింగ్ కోణంలో మేము చేసిన దర్యాప్తులో ఈ విషయాలు నిర్ధారణ అయ్యాయి.

## హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా సుఖ్వీందర్ సింగ్ సుఖు ప్రమాణ స్వీకారం



**సిమ్లా :** కాంగ్రెస్ నేత సుఖ్వీందర్ సింగ్ సుఖు ఆదివారం హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఉప ముఖ్యమంత్రిగా ఆ పార్టీ నేత ముఖేశ్ అగ్నిహొత్రి ప్రమాణ స్వీకారం చేశారు. సుఖు రాష్ట్ర పీసీసీ చీఫ్‌గా గతంలో పని చేశారు. అగ్నిహొత్రి గతంలో శాసన సభలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు.సిమ్లాలోని రిడ్జ్‌లో జరిగిన ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ నేతలు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ వాద్రా , రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ హాజరయ్యారు. ముఖేశ్ అగ్నిహొత్రి మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మొదటి కేబినెట్ సమావేశంలోనే నెరవేర్చుతామని చెప్పారు. పాత పింఛను పథకాన్ని పునరుద్ధరిస్తామని చెప్పారు. కాంగ్రెస్ ఏ రాష్ట్రంలోనూ అధికారం చేపట్టబోదని గతంలో అనేవారని, అయితే తాము బీజేపీ రథాన్ని ఆపామని చెప్పారు.

## తెలంగాణలో పోటీకి జనసేన సై..

### 32 నియోజకవర్గాలకు కార్యనిర్వాహకుల నియామకం



**హైదరాబాద్,** రానున్న అసెంబ్లి ఎన్నికల్లో తెలంగాణలోనూ పోటీ చేసేందుకు జనసేన పార్టీ సిద్ధమవుతోంది. తెలంగాణలో పోటీ చేసేందుకు ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గం ముమ్మర కసరత్తు చేస్తోంది. తెలంగాణలో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఇటీవల ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జనసేన తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి నేమూరి శంకర్‌గౌడ్ కసరత్తు మొదలు పెట్టారు. ప్రస్తుతానికి తెలంగాణలోని 32 నియోజకవర్గాలకు కార్యనిర్వాహకులను ఎంపిక చేసినట్లు స్పష్టం చేశారు. వీరంతా వారికి కేటాయించిన నియోజకవర్గాల్లో పర్యటించి నివేఇక అందజేస్తారని, ఆ నివేదిక ఆధారంగా ఆయా నియోజకవర్గాల్లో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటిస్తామన్నారు.రానున్న ఎన్నికల్లో తెలంగాణలోనూ జనసేన పోటీ చేయనుందని అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించారు. మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో జరిగే భేటీలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశానికి తెలంగాణకు చెందిన జనసేన పార్టీ నేతలు హాజరయ్యారు. ఏపీలో జనవాణి కార్యక్రమంతో తన గ్రాఫ్ పెంచుకున్న పవన్ కళ్యాణ్ ఇప్పుడు తెలంగాణలోనూ పార్టీని బలోపేతం చేసే పనిలో ఉన్నారు. కొండగట్టు నుంచి తెలంగాణలో రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టాలని పవన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# బీఆర్ఎస్ ఢిల్లీ కార్యాలయం సిద్ధం



**న్యూఢిల్లీ,** భారత రాష్ట్ర సమితిగా మారిన తెలంగాణ రాష్ట్ర సమితి ఇక హస్తిన నుంచి కార్యాకలాపాలు ప్రారంభించనుంది. ఈ మేరకు ఆ పార్టీ ఢిల్లీలో కార్యాలయాన్ని ప్రారంభించేందుకు అన్నీ సిద్ధం చేసుకుంది. ఢిల్లీలోని ఎస్పీ మార్గ్‌లో అద్దెకు తీసుకున్న పార్టీ కార్యాలయ భవనంలో మరమ్మత్తు పనులు, మార్పులు చేర్పులు పూర్తిచేశారు. ఈ నెల 14న ఈ కార్యాలయాన్ని ప్రారంభించి హస్తిన నుంచి పార్టీ కార్యాకలాపాలు ప్రారంభించనుంది. ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆదివారం ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రముఖ వాస్తు నిపుణులు సుద్దాల సుధాకర్ తేజ కూడా నేతలిద్దరితోపాటు బీఆర్ఎస్ కొత్త కార్యాలయాన్ని పరిశీలించారు. ఇదివరకే సుధాకర్ తేజ సూచన మేరకు వాస్తుపరంగా కొన్ని మార్పులు, చేర్పులు చేయగా, ఈ నెల 14న కార్యాలయాన్ని ప్రారంభించేందుకు చేపట్టాల్సిన పూజలు, యాగశాల తదితర ఏర్పాట్లను పరిశీలించారు. పార్టీ పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం నుంచి అనుమతి వచ్చిన మర్నాటి నుంచే ఆ పార్టీ అధినేత కే. చంద్రశేఖర రావు జాతీయస్థాయికి విస్తరించే పనులను వేగవంతం చేశారు. ఈ క్రమంలో ఆయన భారత రాష్ట్ర సమితి జెండా ఆవిష్కరణ, బీఆర్ఎస్ పత్రాలపై సంతకాలు చేయడం వంటి పనులను పూర్తిచేశారు. ఇక పార్టీని జాతీయస్థాయికి విస్తరించడం కోసం ఢిల్లీలో పార్టీ కేంద్ర కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఢిల్లీలోని వసంత్ విహార్లో కేంద్ర ప్రభుత్వం కేటాయించిన స్థలంలో భవనాల నిర్మాణం జరుగుతోంది. ఈలోగా తాత్కాలికంగా ఎస్పీ మార్గ్‌లో ఓ భవనాన్ని అద్దెకు తీసుకుని కార్యాకలాపాలు ప్రారంభించేందుకు అక్కడ తగిన మార్పులు, చేర్పులు చేశారు. సొంత భవనం సిద్ధమయ్యే వరకు అద్దె భవనం నుంచి కార్యాకలాపాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ క్రమంలో ఆదివారం ఎంపీ సంతోష్, మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, వాస్తు నిపుణులు సుద్దాల సుధాకర్ తేజ మరికొందరితో కలిసి ఆదివారం ప్రారంభోత్సవానికి జరుగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# మనకు రష్యా నుంచే అధిక చమురు..

మన దేశానికి రష్యా నుంచే అత్యధికంగా చమురు సరఫరా అవుతోంది. వరసగా రెండో నెల నవంబర్‌లోనూ రష్యా మన దేశానికి అతి పెద్ద సరఫరాదారుగా నిలిచింది. ప్రపంచ దేశాల మధ్య చమురు సరఫరా వివరాలను వెల్లడించే వోర్టెక్సా ప్రకారం సౌదీ అరేబియా, ఇరాక్ స్థానాలను రష్యా అధిగమించింది. 2022 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్ చమురు దిగుమతుల్లో రష్యా వాటా 0.2 శాతం మాత్రమే ఉంది. అక్టోబర్‌లో రోజుకు 9,35,556 బారెల్స్ చమురును భారత్‌కు రష్యా సరఫరా చేసింది . నవంబర్‌లోనూ రోజుకు 9,09,403 బారెల్స్ చమురును మన దేశానికి సరఫరా చేసింది. నవంబర్ నెలలో మన దేశం దిగుమతి చేసుకున్న మొత్తం చమురులో 5వ వంతు రష్యా నుంచే వచ్చింది. ఇరాక్ నుంచి రోజుకు 8,61,461 బారెల్స్, సౌదీ అరేబియా నుంచి 5,70,922 బారెల్స్, అమెరికా నుంచి 4,05,525 బారెల్స్ చమురు మన దేశానికి దిగుమతి అయ్యింది. ఉక్రెయిన్-రష్యా యుద్ధం ప్రారంభమైన తరువాతే మన దేశానికి రష్యా నుంచి చమురు దిగుమతులు భారీగా పెరిగాయి. ఉక్రెయిన్ యుద్ధంతో రష్యాపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించాయి. దీంతో రాయితీ ధరకే చమురు అమ్మేందుకు రష్యా నిర్ణయించింది. దీంతో మన దేశం తక్కువ ధరకే రష్యా నుంచి భారీగా చమురును దిగుమతి చేసుకుంటోంది. 2021 డిసెంబర్‌లో మన దేశానికి రోజుకు రష్యా నుంచి కేవలం 36,255 బారెల్స్ చమురు మాత్రమే వచ్చేది. ఆ సమయంలో ఇరాక్ నుంచి 1.05 మిలియన్ బారెల్స్, సౌదీ అరేబియా నుంచి 9,52,625 బారెల్స్ చమురు మన దేశానికి దిగుమతి అయింది. ఈ సంవత్సరం మార్చిలో మన దేశానికి రష్యా నుంచి రోజుకు 68,600 బారెల్స్ చమురు దిగుమతి అయ్యింది. మే నెలలో 2,66,617 బారెల్స్‌కు పెరిగింది. జూన్ నాటికి అది 9,42,694 బారెల్స్‌కు పెరిగి ంది. జూన్‌లో 1,04 మిలియన్ బారెల్స్‌తో ఇరాక్ అతి పెద్ద చమురు సరఫరాదారుగా ఉంది. రష్యా రెండో స్థానంలో ఉంది. మన దేశం రష్యా చమురు దిగుమతి చేసుకోవడాన్ని అమెరికా, దాని మిత్ర పక్షాలు తప్పుపట్టినప్పటికీ మన దేశం దిగుమతులును ఆపలేదు. తమకు తమ దేశ, ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేసింది. రష్యా చమురు ధరపై



నియంత్రణ ఉండాలని అమెరికా, యూరోప్ దేశాలు ఆంక్షలు విధించాయి. భారత్‌కు చెందిన చమురు కంపెనీలు రష్యా నుంచి చమురు కొనుగోలును కొనసాగిస్తాయని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది.నియంత్రణ ధరలకు బయటే వీటిని కొనుగోలు చెస్తాయని తెలిపింది. దేశ ప్రయోజనాల కోసం మన దేశ కంపెనీలు ఎక్కడ తక్కువ ధరకు చమురు లభించినా కొనుగోలు చేస్తాయని విదేశాంగ శాఖ మంత్రి జయశంకర్ ఈ నెల 7న రాజ్యసభలో స్పష్టం చేశారు. ప్రభుత్వం రష్యా నుంచే చమురు కొనుగోలు చేయాలని కంపెనీలకు చెప్పడంలేదని, ఎక్కడ బెస్ట్ డీల్ ఉంటే అక్కడ కొనుగోలు చేయాలని మాత్రమే తాము చెప్పామని ఆయన స్పష్టం చేశారు. యూరోపియన్ యూనియన్ రష్యా చమురు కనీసం బారెల్‌కు 60 డాలర్ల కంటే మించి ఉండకూడదని తీర్మానం చేసింది. ఈ మేరకు 27 సభ్య దేశాలను కోరింది. ఈ ధర కంటే రష్యా తక్కువకు అమ్మకూడదని ఈయూ ఆదేశించింది. డిసెంబర్ 5 కంటే ముందు డీల్స్ దీని పరిధిలోకి రావు. మన దేశం మాత్రం రష్యా నుంచి చమురు కొనుగోళ్లను కొనసాగించాలని నిర్ణయించింది.

## పీటీ ఉష సరికొత్త రికార్డు..



దిగ్గజ అథ్లెట్ పీటీ ఉష భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. శనివారం రిటైర్డ్ సుప్రీం కోర్టు జడ్జి ఎల్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా ఆమె ఏకగ్రీవంగా ఎంపికైంది. దీంతో 95 ఏళ్ల ఐవోఏ చరిత్రలో అధ్యక్ష పదవిని చేపట్టబోతున్న తొలి మహిళగా నిలిచారు. మహరాజా యాదవీంద్రసింగ్ (1934 క్రికెట్) తర్వాత ఈ బాధ్యతలు స్వీకరించబోతున్న తొలి స్పోర్ట్స్ పర్సన్ పీటీ ఉష కావడం గమనార్హం.భారత అథ్లెటిక్స్ చరిత్రలో ఎన్నో మరపురాని విజయాలతో తన పేరును సువర్ణాక్షరాలతో లిఖించుకున్న 58 ఏళ్ల ఉష క్రీడా పాలకురాలిగా ఎన్నిక కావడం ఇదే తొలిసారి. 1984 ఒలంపిక్స్‌లో 400 మీటర్ల హార్డిల్స్‌లో సెకనులో వందో వంతులో పతకం చేజార్చుకుని నాలుగో స్థానంలో నిలిచిన ఈ పయ్యోలి ఎక్స్‌ప్రెస్ 1982, 1994 ఆసియా క్రీడల్లో 100, 200 మీటర్ల పరుగులో రెండేసి పసిడి పతకాలతో మెరిసింది. ఒక్క ఆసియా చాంపియన్‌షిప్‌లోనే 14 స్వర్ణాలతో సహా ఆమె 23 పతకాలు గెలుచుకుంది. ముఖ్యంగా 1986 ఆసియా చాంపియన్‌షిప్‌లో ఏకంగా 5 స్వర్ణాలు సహా 6 పతకాలతో సంచలన ప్రదర్శన చేసింది. ఇటీవలె ఐఓఏ అథ్లెటిక్స్ కమిషన్ ఎన్నిక చేసిన ఎనిమిది మంది అత్యున్నత భారత అథ్లెట్లలో ఉష కూడా ఒకటి. కాగా ఉషతో ఒలింపిక్స్ కాంస్య పతక విజేత గగన్ నారంగ్ (ఉపధ్యక్షుడు), అజయ్ పటేల్ (సీనియర్ ఉపాధ్యక్షుడు) ఎన్నిక కావడం లాంఛనమే. ఎందుకంటే ఈ పదవులకు వీళ్లు మాత్రమే దరఖాస్తు చేశారు.

## ఎయిర్ ఇండియాకు 500 కొత్త విమానాలు..



ఎయిర్ ఇండియా భారీ సంఖ్యలో కొత్త విమానాలను సమకూర్చుకోనుంది. 500 కొత్త విమానాల కొనుగోలుకు సంబందించి బోయింగ్, ఎయిర్‌బస్ సంస్థలకు ఆర్డర్ ఇవ్వనుంది. ఈ డీల్ తుది దశలో ఉందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఎయిర్ ఇండియా 400 వరకు చిన్న విమానాలు, 100కు పైగా పెద్ద విమానాలు ఉన్నాయని ఈ వర్గాలు తెలిపాయి. ఎయిర్ ఇండియా సమకూర్చుకోనున్న కొత్త విమానాల్లో ఎయిర్‌బస్ ఏ350 విమానాలు, బోయింగ్ 787, 777 విమానాలు ఉన్నాయి. ఈ రెండు కంపెనీలతో టాటా గ్రూప్ జరుపుతున్న చర్చలు తుది దశకు చేరుకున్నాయి. కొద్ద రోజుల్లోనే ఈ కొత్త విమానాల ఆర్డర్‌ను అధికారికంగా వెల్లడించనున్నట్లు తెలిపాయిమొత్తం విమానాల కొనుగోలు విలువ 100 బిలియన్ డాలర్లకు పైగా ఉంటుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇంత భారీ సంఖ్యలో ఒకే సారి కొత్త విమానాల కొనుగోలుకు ఇంత వరకు ఏ సంస్థ ఇవ్వలేదని తెలిపారు. చాలా సంవత్సరాల క్రిత ం అమెరికాకు చెందిన విమానాయాన సంస్థ 460 ఎయిర్ బస్, బోయింగ్ జెట్ విమానాలను కొనుగోలు చేసింది.కరోనా తరువాత విమానయాన రంగం పూర్తి స్థాయిలో కోలుకుంటోంది. ప్రయాణీకుల డిమాండ్ క్రమంగా పెరుగుతోంది. ఈ డిమాండ్‌కు అనుగుణంగా సర్వీస్‌లు పెంచుకునేందుకు కొత్త విమానాలను కొనుగోలు చేయాలని టాటా గ్రూప్ నిర్ణయించింది.ఎయిర్ ఇండియాను కొనుగోలు చేసిన తరువాత టాటా గ్రూప్ వేగంగా విస్తరించేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా సింగపూర్ ఎయిర్‌లైన్స్, టాటా గ్రూప్ సంయుక్తంగా నిర్వహిస్తున్న విస్తారాలోని మెజార్టీ వాటాను కొనుగోలు చేసింది.అదే విధంగా ఎయిర్ ఏషియాలోనూ మెజార్టీ వాటాను కొనుగోలు చేసి రెండు సంస్థలను ఎయిర్ ఇండియాలో విలీనం చేసింది. ఈ విలీనంతో ప్రస్తుతం టాటా గ్రూప్‌లో 218 విమానాలు ఉన్నాయి. జాతీయ, అంతర్జాతీయ సర్వీస్‌లను గణనీయంగా పెంచుకోవాలని టాటా నిర్ణయించింది. ఇందుకోసమే భారీ సంఖ్యలో కొత్త విమానాలను కొనుగోలు చేస్తోంది.ప్రస్తుతం ఎయిర్ ఇండియా దేశీయ, విదేశీ సర్వీస్‌ల్లో ఇండిగో తరువాత రెండో స్థానంలో ఉంది. ఈ రెండు రంగాల్లోనూ అగ్రస్థానమే లక్ష్యంగా టాటా గ్రూప్ ఈ నిర్ణయం తీసుకుంది.

## జనవరి 27 నుంచి 31 వరకు పీఠం వార్షికోత్సవం

**విశాఖపట్నం–** విశాఖ శారదాపీఠం వార్షికోత్సవాలు జనవరి 27 నుంచి 31 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించను న్నారు. ప్రతీ ఏటా సాంప్రదాయ బద్దంగా నిర్వహించే ఈ వార్షికోత్సవాలను ఈ ఏడాది కూడా అత్యంత ఘనంగా నిర్వ హించాలని పీఠం వర్గాలు భావించాయి. ఇందు కోసం పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి పర్యవేక్షణలో ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభించారు. ప్రతీ ఏటా పీఠం వార్షికోత్సవాల్లో యజ్ఞయాగాదులు, హోమాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు, పలు సేవా కార్యక్రమాలు నిర్వ హణ చేపడుతుంటారు. ఈ నేపథ్యంలోనే శనివారం పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర హైదరాబాద్‌లోని రాజభ వన్‌కు వెళ్లి తెలంగాణ గవర్నర్ తమిళసైకి వార్షికోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. పీఠం వార్షి కోత్సవంతో పాటు రాజశ్యామల యాగంలో పాల్గొని



అమ్మవారి అనుగ్రహం, పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వ తి మహాస్వామి ఆశీస్సులు పొందాలని తమిళసైను కోరారు.

# ప్రజా గోస బిజెపి భరోసా బైక్ ర్యాలీ మూడవ రోజు

**నల్లగొండ జిల్లా వార్త మిర్రర్....**

ప్రజా గోస బిజెపి భరోసా బైక్ ర్యాలీ మూడవ రోజు కనగల్ మండలం లోని ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి లో ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీని అక్కడి నుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగొని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగ యువకులకు , ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు,కౌలు రైతులు ఆత్మ హత్యలు చేసుకున్నారు,

హామీలు ఇచ్చి అమలు పరచకుండా తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారు అని తెలంగాణ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు .డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్త అని చెప్పాడు,దళితులకు మూడెకరాల భూమి ఇస్తా అని చెప్పి దళితులను మోసం చేసిండు అని

రైతు బందు ఇస్తా అని గొప్పలు చెబుతున్నాడు ,అంతే కానీ రైతులకు ఇచ్చే అన్ని సబ్సిడీలు ఇవ్వడం లేదు అని శ్రీనివాస్ గౌడ్ అన్నారు

మద్యం వలన 42 వేల కోట్ల రూపాయల ఆదాయం కోసం అనేకమైన వైన్స్ షాప్ లు పెట్టించిండు అని

కెసిఆర్ దొర అహంకారం తో మాట్లాడుతున్నాడు ,మనలను అడుక్కునే విధంగా చేస్తున్నాడు అని అన్నారు,

తెలంగాణ వస్తే కెసిఆర్ కుటుంభానికే ఉద్యోగాలు వచ్చాయి కానీ బడుగు బలహీన వర్గాలకు ఏ ఒక్కరికీ కూడా ఉద్యోగాలు రాలేదు అని శ్రీనివాస్ గౌడ్ అన్నారు ఈ కార్యక్రమంలో కనగల్ మండల అధ్యక్షులు పులకరం బిక్షం గౌడ్,బిజెపి రాష్ట్ర నాయకులు



వీరెల్లి చంద్ర శేకర్,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్ రెడ్డి,నూకల వెంకట్ నారాయణ రెడ్డీ,బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ పాలకూరి రవి గౌడ్,పోతే పాక లింగ్వమి ,తిరంధాస్ కనకయ్య,ప్రవీణ్,శంకరయ్య, బ్రమ్మచారి,సైదులు,భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## సందడి సందడిగా ఏ ఈ సి ఎస్ విద్యాలయం వార్షికోత్సవాలు




**కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్10:** ఈసీఐఎల్ డి ఏ ఈ కాలనీలోని అను శక్తి కేంద్రీయ విద్యాలయ (ఏ ఈ సి ఎస్-1) వార్షికోత్సవ వేడుకలు సందడిగా జరిగాయి. ఈసీఐఎల్ లోని హెూమీ జే బాబా కన్వెన్షన్ లో జరిగిన ఈ వేడుకలను ఎన్ ఎఫ్ సి చైర్మన్,సిఈ దినేష్ శ్రీవాస్తవ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో సాధన చేస్తే ఎంచుకున్న లక్ష్యాలను చేరుకుంటారన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు వారి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. విపరీతమైన చరవాణి వాడకంతో జరిగే అనర్థాలపై విద్యార్థులు చేసిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివిధ రాష్ట్రాల సాంస్కృతి సాంప్రదాయం ప్రతిబింబించే నృత్యాలను విద్యార్థులు చేసి అదరగొట్టారు. విద్యా సంవత్సరంలో చదువు,క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా ప్రీతి శ్రీవాత్సవ,పాఠశాల ప్రిన్సిపాల్ డి రాజశేఖర్ రావు, హెడ్ మిస్ సోనియా కపూర్,ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ గుజ్జరి పెద్దయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

**ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 11**



రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మున్సిపాలిటీ పరిధిలో అమనగల్లు మాజీ సర్పంచ్ గుజ్జరి పెద్దయ్య శనివారం రోజు అనారోగ్యంతో మృతి చెందరు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి మరియు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి వారి భౌతిక కాయాన్ని పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరార్శించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ అనిత విజయ్, మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు,మాజీ జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ వస్పుల జంగయ్య, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి. మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమల్ల సుభాష్,రైతు విభాగం మండల అధ్యక్షులు రూపం వెంకట్ రెడ్డి,సురేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు విటాయిపల్లి రమేష్, డి ఆర్ ఎస్ పార్టీ మీడియా నాయకులు వడ్డెమోని శివకుమార్, మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ పూసల భాస్కర్, బి.ఆర్.ఎస్ యూత్ వింగ్ నాయకులు కొమ్ము ప్రసాద్, జి ఎస్ ఆర్ యువ సైనికుడు సుమన్ నాయక్,బాలకృష్ణ, విజయ్ రాథోడ్, కేవన్ఆర్ యువసేన నాయకులు మెకానిక్ బాబా. తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన జెడ్పిటిసి దశరథ్ నాయక్కి ఏ సీ ఎస్ గంప్ప వెంకటేష్ గుప్తా



**కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 11**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కర్తాల్ మండలం సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరమని గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ నాయక్ అన్నారు. సీఎం సహాయనిది ఉందనే భరోసాతో పేద ప్రజలు రాజధాని లోని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లలో వైద్యం చేయించుకుంటున్నారని తెలిపారు. అందులో భాగంగానే రేఖ్య తండా గ్రామపంచాయతీకి చెందిన లాలమ్మకు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో 30,000 రూపాయల సీఎం సహాయ నిధి చెక్కు మంజూరైంది. అయితే ఈరోజు కడ్తాల్ మండల కేంద్రంలోని జెడ్పిటిసి నివాసంలో ఈ చెక్కుని జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, సర్పంచ్ సులోచన సాయిలు, డైరెక్టర్ సేవ్య నాయక్, ఉప సర్పంచ్లు రామకృష్ణ, జగన్ నాయక్, శారద పండు వార్డు సభ్యులు మహేష్, శ్రీను, కోటియా,భీమణ్, గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటయ్య రాములు,నాయక్ పాండు నాయక్, నాయకులు ఇషాద్, శ్రీకాంత్, శ్రీను, అంజి, గణేష్ రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన జడ్పీ చైర్మన్ బాలాజీ సింగ్ ఠాగూర్




మాజీ గ్రంథాల డైరెక్టర్ వస్పుల జంగయ్య

**ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 11**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో ఆమనగల్ మాజీ సర్పంచ్ గుజ్జరి పెద్దయ్య మృతి చెందిన విషయం అనుచరుల ద్వారా తెలుసుకున్న నాగర్ కర్నూల్ జిల్లా జడ్పీ చైర్మన్ బాలాజీ సింగ్ ఠాగూర్ వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ గ్రంథాలయ డైరెక్టర్ వస్పుల జంగయ్య. బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి. మార్కెట్ డైరెక్టర్ రమేష్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ పూసల భాస్కర్. శేఖర్. బాలకృష్ణ అజిలాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు. సిద్ధగోని రమేష్ గౌడ్. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి



**వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 11**

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం శంకర్ కొండ గ్రామం గన్యాభగత్ తాండ కు చెందిన రవీందర్ నాయక్ కుమారునీ వివాహ వేడుకలో హాజరై వధూవరులను బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమం లో ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమల్ల సుభాష్,రైతు విభాగం మండల అధ్యక్షులు రూపం వెంకట్ రెడ్డి,శ్రీను నాయక్,సుమన్ నాయక్,విజయ్, శ్రీకాంత్, గణేష్ తదితరులు ఉన్నారు..

## వివాహ వేడుకకు హాజరై వధూవరులని ఆశీర్వదించిన సుదగాని హరి శంకర్ గౌడ్



**యాదాద్రి వార్త మిర్రర్**

ఆలేరు పట్టణ కేంద్రంలో ప్రకాష్ గార్డెన్లో మూట కొండూరు మండలం అమలబోలు గ్రామానికి చెందిన శ్రావణి మహేష్ వివాహ వేడుకకు హాజరై వధూవరులని ఆశీర్వదించిన రాష్ట్ర బిజెపి నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్...

## ఏం.కె.చిట్ ఫండ్ షాప్ ను ప్రారంభించిన శాసనసభ్యులు..దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్...**

ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడా డివిజన్ పరిధిలోని సాగర్ ప్రధాన రహదారిపై నూతనంగా నెలకొల్పిన ఏం.కె.చిట్ ఫండ్ షాప్ ను ప్రారంభించిన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు నల్ల.రఘుమరెడ్డి వరప్రసాద రెడ్డి రాజిరెడ్డి రోజారెడ్డి మరియు నిర్వాహకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంబించన... ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్



**రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్...**

ఈరోజు ఉదయం ఎల్బీనగర్ నియోజకవర్గం చైతన్యపురి డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్ కాలనీలో షణ్ముఖ వైష్ణవి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ చైతన్యపురి పరిసర ప్రాంతాలలోని ప్రజలు ఉచిత వైద్య శిబిరంలో లభించు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా నాణ్యమైన వైద్య సేవలను అందిచాలని హాస్పిటల్ వారిని కోరారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఇంఛార్జి సిరీష్ కుమార్ ఎండీ.డా సురేష బాబు డా.మురళి కృష్ణ డా.మల్లేష్ చిన్నా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చౌహాన్ హాస్పిటల్ మెడికల్ క్యాంపును ప్రారంభించిన మంత్రి.....సబితా ఇంద్రారెడ్డి




**రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్...**

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ షరీఫ్ నగర్ లో చౌహాన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపును తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెరాస అధ్యక్షులు రామిరెడ్డి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఒంగేటి లక్ష్మారెడ్డి కళ్లెం ఎల్లారెడ్డి హరి గౌడ్ దండు గణేష్ పోరెడ్డి వెంకటరెడ్డి డాక్టర్ రాఫిక్ మాధవరెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ సాంబశివ మరియు చోహాన్ హాస్పటల్ సంబంధించిన డాక్టర్లు మరియు వారి వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ దేవి గుడి నిర్మాణానికి భూమి పూజ



ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 11**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండలం రాముసుంతల తాండలో ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోనా శ్రీనివాస్, ఎంపీటీసీ సరిత పంతు, మాజీ సర్పంచులు రచ్చ శ్రీరాములు, హుమ్లా నాయక్, ఆనంద్, మాజీ ఎంపిటిసి వల్లి పంతు, నాయకులు లాలు. జగన్. బన్సీలాల్. తండావాసులు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్. రమేష్ నాయక్. కొండల్ యాదవ్. ఆప్కార్ వెంకటేష్. చౌదర్పల్లి వార్డ్ నెంబర్ తిరుపతి. రమేష్ గౌడ్. శ్రీనివాస్ రెడ్డి. గన్నోజు సత్యం. సురేందర్ రెడ్డి. అభినయ్ రెడ్డి. జగన్. రాహుల్ నాయక్. తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిక..

-చిమిర్యాల మాజీ సర్పంచ్ తో పలువురు చేరిక..

**సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్**

మండలంలోని చిమిర్యాల గ్రామంలో బిజెపి సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ గడ్డం స్వామి చిమిర్యాల సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మునుగోడు శాసనసభ్యుడు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆయనకి కండువా కప్పి, ఆహ్వానించారు. ఆయనతో పాటు బిజెపి నాయకులు మొగుదాల శివశంకర్ గౌడ్,మర్రి కృష్ణ యాదవ్ చేరారు. అనంతరం మాజీ సర్పంచ్ గడ్డం స్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాల కు ఆకర్షితునై,బి.ఆర్.ఎస్ పార్టీలో చేరానని అన్నారు. అంతే కాకుండా



ఎమ్మెల్యే కూసుకుంట ప్రభాకర్ రెడ్డి ఆదేశాలను సారంగా,పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చిమిర్యాల సర్పంచ్,ఎంపీటీసీ శ్రావణి జైపాల్ రెడ్డి, బి.ఆర్.ఎస్ నాయకులు గడ్డం లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కిసాన్ సెల్ అధ్యక్షుడిగా విష్ణు గౌడ్ కి నియామక పత్రం

మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్ రెడ్డి సతీమణి ఆశ్లేషా రెడ్డి

తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్



**తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 10**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్ రెడ్డి సతీమణి ఆశ్లేష రెడ్డి చేతుల మీదుగా తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడిగా విష్ణు గౌడ్ కి నియామక పత్రం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి కల్వకుర్తి సోషల్ మీడియా ఇంచార్జి అజీమ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ వెంకటేష్, శ్రీనివాస చారి,సుదర్శన్ రెడ్డి,ఆరిఫ్, వెంకటేష్, బాలకృష్ణ, జంగయ్య ప్రవీణ్ రెడ్డి సుదర్శన్ రాజు శివ రమేష్ నాయక్ రాజు గణేష్ తదితరులు పాల్గొన్నారు..

# ధ్వజస్థంభ ప్రతిష్టాపన మహోత్సవంలో..అందెల శ్రీరాములు





**రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్...**

మహేశ్వరం మండలం నాగారం దగ్గర ఏనుగు చెరువుతండాలో ధ్వజస్థంభ ప్రతిష్టాపన మహోత్సవంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములుకు వేద పండితులు మంత్రోచ్చరణలతో ఘనస్వాగతం పలికారు. హిందూధర్మం కాపాడుకునేందుకు ప్రతీ ఒక్కరూ తమవంతుగా కృషి చేయాలని కోరారు. అయ్యప్ప ఆంజనేయ మాలధారణ చేసిన స్వాముల ఆశీస్సులు తీసుకున్నారు శ్రీరాములు ప్రతీ పల్లె తండాల్లో బడి గుడి ఉండాలని ఆకాంక్షించారు అందెల శ్రీరాములు యాదవ్.ఈ కార్యక్రమంలో నాగారం ఎంపీటీసీ కుండె వెంకటేష్ గురుస్వామి మహేందర్ ముదిరాజ్ సురేష్ కేతావత్ తవర్యా తుక్కుగూడ కౌన్సిలర్లు బోధ యాదగిరి రెడ్డి రాజమోనిరాజు జాపాల భావన సుధాకర్ ఆంజనేయులు బంటు రమేష్ దొంత్రమోని రాజు యాదగిరి శివలింగం సహా పలువురు బీజేపీ బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

**సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్**

మండలంలోని కొత్తగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యానికి గురైన తోటకూరి కృష్ణ కుమారుడు కి స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సహకారంతో 60 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఆదివారం పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆలోచనల విధానం,సంక్షేమ పథకాలు, బడుగు,బలహీన వర్గాలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి, ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు పట్ల వరంగా మారిందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దోనూరి సుశీల,ఎంపిటిసి దోనూరి శ్రావణి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు దొనురి జైపాల్ రెడ్డి,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వల్లూరి గాలయ్య,టిఆర్ఎస్ నాయకులు దోనూరి చంద్రశేఖర్ రెడ్డి,గణం ఆంజనేయులు,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకుపల్లి బీరయ్య, ఉపాధ్యక్షుడు రొమ్ముల సత్యం, ప్రధాన కార్యదర్శి సిరిపంగి బుచ్చయ్య,వార్డు మెంబర్లు లింగస్వామి,యాదగిరి,అనిత బీరయ్య,బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు చెరుకుపల్లి లింగస్వామి,అనిత సత్యం, గీత కరుణాకర్,గూడూరి రాజశేఖర్ రెడ్డి,పంగరెక్క యాదయ్య, జీడిమెట్ల రవి ప్రసాద్,సాయి తదితరులు పాల్గొన్నారు.



## పెరుమాళ్ళ కుంట తాండ కు రహదారి

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 11

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని మర్రి గుంత తండ గ్రామ పంచాయతీ,పెరుమాళ్ళ

తాండాకు దారి లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అది చూసి చలించిపోయిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి. వెల్దండ మండలానికి చెందిన పెరుమాళ్ళ కుంట తాండ రోడ్డుకు మరమ్మతులు చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం ఆదివారం రోడ్డు మరమ్మతులు చేపట్టారు.రోడ్డు మరమ్మత్తు పనులను మర్రిగుంత తండా సర్పంచ్ శ్రీను నాయక్

,ఉపసర్పంచ్ దేస్య నాయక్. తో కలిసి ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేష్ నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా పెరుమాళ్ళ తాండా ప్రజానీకం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శక్రు, చందర్, శంకర్, రాజు, జైపాల్. తండావాసులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సాయం అందించిన సర్పంచ్ పాండు నాయక్.

**సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్:**



మండలంలోని వెంకంబావి తండా కు చెందిన కొర్ర కిషన్ శుక్రవారం రోజున గుండెపోటుతో మరణించరని వెంకంబావి తండా గ్రామ సర్పంచ్ పానుగోతు పాండురంగ నాయక్ వారి కుటుంబానికి 5 వేళా రూపాయల ఆర్థిక సహాయన్నీ అందజేసి.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్, విద్యా కమిటీ చైర్మన్, కరంటోతు మోత్యా నాయక్, వార్డు సభ్యులు కొర్ర శ్రీను,కొర్ర రఘు , జీవవైవిధ్య సభ్యులు కరంటొతు రఘు, కరంటోతు బోజ్జ,పానుగోతు తరూణ్, కొర్ర హనుమంతు, కొర్ర విజయ్,కరం టోతు కృష్ణ ,విను, వినోద్, భాస్కర్ ,కనకమ్మ ,రాజమ్మ, లలిత, విజయ, సునీత ,అనిత ,స్వరూప,బిచ్చి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన కాంగ్రెస్ యూత్ వింగ్ ప్రధాన కార్యదర్శి పర్శపాకుల రమేష్



**ఏఐసీసీ మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చందర్ రెడ్డి సతీమణి అశ్లేష రెడ్డి**

**కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 11**

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామానికి చెందిన పర్శపాకుల రమేష్ ని యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గా నియమించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పట్టణంలో ని ఆర్/బి

అతిథి గృహంలో మాజీ శాసనసభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి సతీమణి చల్లా ఆశ్లేషా రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్న నూతన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పర్శపాకుల రమేష్. మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం కోసం పూర్తి స్థాయిలో పనిచేస్తానని రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమం లో నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అనిల్ గౌడ్ , బాలరాజు,ముత్యాల్ రెడ్డి, జంగయ్య గౌడ్ ఇస్తారి , రవి, సంతోష్ , సుదర్శన్, ఐలేన్ , కిరణ్ , మహమ్మద్, మాలిక్ , అయూబ్ ,అనిల్ కుమార్, సత్యం తదితరులు పాల్గొన్నారు

## మిత్రులతో కలిసి వధూవరులను ఆశీర్వదించిన సుదగాని హరిశంకర్ గౌడ్

**యాదాద్రి వార్త మిర్రర్**



యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో శుభం గార్డెన్స్ లో కంబోజు యాదయ్య కుమారుడి వివాహ మహోత్సవ కార్యక్రమంలో మిత్రులతో కలిసి వధూవరులను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్

## జన్మదిన వేడుకల్లో పూర్వ ఉపాధ్యాయులను కలిసిన పూర్వ విద్యార్థుల బృందం



**ఎల్బీనగర్ వార్త మిర్రర్**

నారాయణపూర్ ఉన్నత పాఠశాలలో 93-98 విద్యా సంవత్సరంలో విద్యను బోధించిన మణికొండ ప్రసాద్ మనవడి పుట్టినరోజు సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులు మల్లేశ్వరి మేడం పనిహార్ ఉష టీచర్ గార్లను పూర్వ విద్యార్థులు ఉప్పల లింగస్వామి మహమ్మద్ అజహార్ సతీష్ శ్రీనివాస్ రెడ్డి సంతోష్ కుమార్ పాల్గొని పూర్వ ఉపాధ్యాయుల యోగక్షేమాలు అడిగి నాటి పాఠశాల రోజులను గుర్తు చేసుకున్నారు పూర్వ ఉపాధ్యాయులు నారాయణపూర్ గ్రామం పాఠశాల ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు

## జిల్లా కాంగ్రెస్ నూతన అధ్యక్షునికి ఘన సన్మానం

**వార్త మిర్రర్ పెబ్బేరు,,,,,,,**

వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికయిన శ్రీ రంగాపురం జెడ్పిటిసి రాజేంద్రప్రసాద్ యాదవ్ ను పెబ్బేరు మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ నివాసంలో మండల కాంగ్రెస్ పార్టీ నేతల సమక్షంలో మాజీ సర్పంచ్ అక్కి సుశీల మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించి,పార్టీ అభ్యున్నతికి శయా శక్తుల శ్రమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు రాములు యాదవ్,జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు రంజిత్ కుమార్,బిసి సెల్ నాయకులు బురమోని రాములు యాదవ్,ఎంపీటీసీ ఎల్లస్వామి,మాజీ సర్పంచ్ లు సురేందర్ గౌడ్,వెంకటేష్ సాగర్,మాజీ వార్డు సభ్యులు వెంకట్ రాములు,సత్యనారాయణ,విజయ్ వర్ధన్ రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## వీధి వ్యాపారస్తుడి ఆదుకున్నా మంత్రి ...సబితా ఇంద్రారెడ్డి

**రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్...**



మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లెనిన్ నగర్ లో నివాసం ఉండే ఆలే జంగయ్య సైకిల్ పై చాపలు వీధి వీధి తిరిగి అమ్ముకునేవాడు లెనిన్ నగర్ కట్టపైన మంత్రి సబితా ఇంద్రారెడ్డి ని నెల రోజుల క్రితం కలవడంతో మంత్రి జంగయ్యను ఆప్యాయతతో పలకరించి వ్యాపారం ఎలా నడుస్తుంది అని వివరాలు అడిగి తెలుసుకుని జంగయ్య వయస్సు సహకరించడం లేదు సైకిల్ తొక్క లేకపోతున్నాను చాలా ఇబ్బంది అవుతుంది సైకిల్ పై వ్యాపారం చేయాలంటే చాలా ఇబ్బందిగా ఉంది అని తెలపడంతో మంత్రి మానవత్వాన్ని చాటుకుని తన సొంత నిధులతో నేడు టీవీఎస్ ముపైడ్ బైక్ ను జంగయ్యకు అందజేశారు.



## చలితో వణుకుతున్న వృద్ధునికి దాతృత్వం చాటుకున్న..

**-ఎం.డి రహీం షరీఫ్..**

**సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్**

మండల కేంద్రంలో గత రెండు రోజుల నుండి వాతావరణం చలిగా ఉన్న పరిస్థితుల్లో స్థానిక చౌరస్తాలో ఒక వృద్ధుడు అక్కడ ఉన్న బెంచి పై పడుకున్న వ్యక్తిని చూసి చలించి గ్రామానికి చెందిన ఎండి రహీం షరీఫ్ అతనికి చెద్దర ఒక స్వెటర్ని ఇచ్చి దాతృత్వం తీర్చుకున్నాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను నా హృదయంతో చలించి ఏదో చిన్న సహాయంగా అతన్ని చూసి తట్టుకోలేక ఒక చద్దర. శేటర్ ని అందించిన మిలో ఇలాంటి వి కనిపిస్తే మీరు సహాయం చేయండని ఆయన అన్నారు..

## శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధిలో.. ముద్దగౌని రామ్మోహన్ గౌడ్

**రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్...**



ఈ రోజు ఉదయం కొత్తపేట మోహన్ నగర్ కాలనీలో నమస్తే తెలంగాణ ఎల్బీనగర్ జోనల్ ఇంచార్జి మేకల సత్యనారాయణ గురుస్వామి ఆధ్వర్యంలో వారి నివాసం వద్ద శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి 18వ మహాపడి పూజా కార్యక్రమం అంగరంగవైభవంగా నిర్వహించారు . ఈ మహా పడిపూజా కార్యక్రమంలో ఎల్బీనగర్ తెరాస పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ కొత్తపేట మాజీ కార్పొరేటర్ జి వి సాగర్ రెడ్డి చైతన్యపురి మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి



పాల్గొని శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారిని దర్శించుకొవడం జరిగింది . ఈ పూజా కార్యక్రమంలో బద్దుల మల్లేష్ యాదవ్ జాఫర్ భాయి పద్మ మల్లెపాక యాదగిరి తదితరులున్నారు పాల్గొన్నారు

## మంత్రి ని కలిసిన మీర్పేట 16వ డివిజన్ కాలనీవాసులు



**బాలాపూర్, వార్త మిర్రర్**

మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 16 వ వార్డు డివిజన్ లోని శ్రీ సాయి కృపా నగర్ కాలని, ఓల్డ్ పాశ్ కాలని, పాశ్ కాలని ఫేస్2, పాశ్ కాలని ఫేస్3, విజయపురి కాలని, సాయి సామ్రాట్ నగర్ కాలనీ సర్వేనం137, 138, 139,140లలో కొత్తగా ఇంటి నిర్మాణం చేయాలంటే మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు రావడంలేదు తద్వారా బ్యాంకు లోనులు రావడంలేదు సరే ఇంటిని నిర్మిస్తే ఇంటీ పన్ను చాలా అధికంగా అవుతుంది కాబట్టి స్థానిక కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ సమస్యను సములంగా పరిష్కారించడానికి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ని కలిసి చెప్పడం జరిగింది..అలాగే ఈ సమస్యను వివిధ కాలనీల నివాసులతో కలసి జిల్లేలగూడ %=జ×% రోడ్డులో %మీూా% క్యాంపు కార్యాలయంలో కలసి వినతిపత్రం అందజేశారు మంత్రి స్పందిస్తూ సాధ్యమైనంత త్వరలో ఈసమస్యను పరిష్కారానికి కృషి చేస్తాను అన్నారు.. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డిగారు

, రాష్ట్ర బంజారా సంఘం నాయకులు దీప్ లాల్ చౌహాన్ , వివిధ కాలనీల అధ్యక్షులు ఆకుల హరీశ్, చంద్రూ నాయక్, సుబ్రహ్మణ్యం, మాజీ అధ్యక్షులు మేకల యాదగిరి, ప్రేమ్ కూమార్, ప్రధాన కార్యదర్శులు సుబ్బారావు, యాదగిరి రెడ్డి, వివిధ కాలనీల నివాసులు పాల్గొన్నారు

## చదవుకోలేని పేద విద్యార్థులకు ఆర్థికంగా అండగా ఉంటా



భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

యాదాద్రి వార్త మిర్రర్

పేద విద్యార్థులకు సాయం చేస్తూ వారి ఉన్నతికి తోడ్పాటు అందిస్తున్నారు. తాజాగా నల్లగొండ నియోజకవర్గానికి చెందిన ముగ్గురు మెడికల్ విద్యార్థులకు ఒక్కక్కోరికి 75వేల ఆర్థిక సహాయం చేశారు. భాషాపక కళ్యాణి, కొరివి మహేష్, చెరుపల్లి నిహారిక ఎంబీబీఎస్ సీట్లు సాధించగా.. వీరి చదువు పూర్తయ్యే వరకు ఖర్చు అంతా భరిస్తానని వెంకట్ రెడ్డి హామీ ఇచ్చారు. అందులోభాగంగానే 75వేల సాయం చేశారు. ఈ ఏడాది 28మంది విద్యార్థులకు కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం అందించారు ఎంపీ వెంకట్ రెడ్డి.

## బీర్ల అయిలయ్య ను ఘనంగా సన్మానించిన... ఆలేరు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



యాదాద్రి వార్త మిర్రర్

టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన బీర్ల ఐలయ్య ను మరియు టిపిసిసి ఉపాధ్యక్షురాలుగా నియమితులైన శోభారాణి ని ఆదివారం ఆలేరు ఇందిరా కాంగ్రెస్ భవనంలో పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఎజాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎం ఏ ఎజాస్ ,మహిళ జిల్లా అధ్యక్షురాలు అధ్యక్షురాలు నీలం పద్మ, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ వెంకటస్వామి,మరియు ఎక్స్ ఎంపిటిసి జైనుద్దీన్,వల్లేపు ఉప్పలయ్య, యాదగిరిగుట్ట మండలం అధ్యక్షులు కానుగు బాలరాజు,ఆలేరు పట్టణ ఓబిసి అధ్యక్షుడు పోరల్ల సతీష్, మల్లెల శ్రీకాంత్ జూకంటి, రమేష్,బడుగు జాంగిరా యువజన నాయకులు పర్రే రమేష్, కర్రే అజయ్,బొడ్డు మల్లేష్,బోడ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పందుల యాదగిరి..

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్



తెలంగాణ గీత పనివారల సంఘం ద్వితీయ మహాసభల ప్రారంభోత్సవాన్ని అలాగే గీత పని వరల సంఘం 65 వారోత్సవాలను హైదరాబాద్. పీర్జాదిగూడలో పెద్ద ఎత్తున నిర్వహించారు. అనంతరం ఈ యొక్క వారోత్సవాలలో గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు పందుల యాదగిరి గౌడ్ ని నియమించారు.ఈ సందర్భంగా పందుల యాదగిరి మాట్లాడుతూ నా యొక్క ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.గీత కార్మిక సొసైటీకి నా వంతుగా సమస్యలపై పోరాటం చేస్తానన్నారు.అనంతరం రాష్ట్ర కమిటీకి ఎన్నికైనందున నారాయణపురం గౌడ సంఘం తరుపున ఆయనకు హార్ధిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## మర్రిగూడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆయన మృతికి సంతాపం

మర్రిగూడ వార్త మిర్రర్:



మర్రిగూడ మండలంలో సీనియర్ జర్నలిస్టు గా అందరి మన్ననలు పొందిన పసునూరి సతీష్ చంద్రరావు ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతిచెందారు. గత 25 సంవత్సరాలుగా ఈనాడు విలేఖరిగా పనిచేస్తూ ఈ ప్రాంత ప్రజలకు ఆయన విశిష్ట సేవలు అందించారు. 2 నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై ఆసుపత్రిలో కోమాలో ఉన్నారు.

1986లో మండల కేంద్రంలోని చౌరస్తా సమీపంలో శాలివాహన జూనియర్ కళాశాలను స్థాపించి ఎందరో విద్యార్థులకు ఆయన విద్యాబుద్ధులను నేర్పించారు. బ్రెయిన్ సర్జరీ అయిన సికింద్రాబాద్ లో రిహాబిలిటేషన్ సెంటర్లో చికిత్స పొందుతూ ఉదయం కన్నుమూశారు. మృతునికి కుమారుడు, కుమార్తె, భార్య ఉన్నారు. మర్రిగూడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆయన మృతికి సంతాపం తెలుపుతూ ప్రధాన కూడలిలో ఆయన చిత్రపటానికి జర్నలిస్టులు శ్రద్ధాంజలి ఘటించారు.

## ఎమ్మెల్సీ కవితపై బిజెపి చేస్తున్న తప్పుడు ఆరోపణలు ఖండిస్తున్న

### ఆమనగల్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సురమళ్ళ సుభాష్ బిజెపికి తగిన గుణపాఠం ప్రజలే చెప్తారు డైరెక్టర్ సురమళ్ళ సుభాష్



అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 11

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మండలం కె.సి.ఆర్. బి ఆర్ ఎస్ పార్టీ నీ ఇరుకున పెట్టడానికి ఎమ్మెల్సీ కవిత పై బీజేపీ చేస్తున్న సంబద్ధమైన నిరాధార ఆరోపణలు ఖండిస్తున్నామని మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమల్ల సుభాష్ అన్నారు.ఉద్యమ నాయకురాలు, జాగృతి అధ్యక్షురాలు కవిత పై తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.సిబిఐ కవిత కు ఇచ్చింది వివరణ కోసం నోటీసు మాత్రమేనని దాని బీజేపీ నేతలు ఏదో జరిగిపోయినట్లు అసత్య,అవాస్తవ ప్రచారాలు చేయడం సరికాదన్నారు.ఎమ్మెల్యేల కొనుగోలులో నిందుతులుగా ఉన్న బీజేపీ నాయకులు ఎందుకు సిట్ ముందుకు ఎందుకు రాలేకపోతున్నారని ప్రశ్నించారు

కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ పెట్టి కేంద్రం లో ప్రకంపనలు సృష్టిస్తుడడం తో అయ్యోమయంలో దిక్కుతోచని పరిస్థితులలో బీజేపీ నేతలు జంకుతున్నారని అందుకే ఇలాంటి అవస్థమైన ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తే ప్రజలే మికు బుద్ధి చెప్తారని ఆమనగల్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సురమళ్ళ సుభాష్ తెలిపారు.ఈ కార్యక్రమం లో యూత్ వింగ్ మండల నాయకులు కొమ్ము ప్రసాద్, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ఒగ్గు మహేష్, బిఆర్ఎస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సుమన్ నాయక్, వినోద్ నాయక్, కళ్యాణ్, గణేష్ తదితరులు ఉన్నారు

# నాకు పదవులు ముఖ్యం కాదు పేదలు కార్యకర్తలే ముఖ్యం

ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్



నల్లగొండ నియోజకవర్గం నుండి ఇప్పటికి ఏ కష్టం వచ్చినా నాకే బాధితులు, స్థానికులు ఫోన్ చేస్తున్నారు.. వారిని అన్ని రకాలుగా ఆదుకుంటున్న... అండగా ఉంటా...

రైతులు సాగునీటి కష్టాలు కూడా నా దృష్టికి తీసుకువస్తున్నారు.. వాటినీ పరిష్కరిచాను...

నల్లగొండ నియోజకవర్గానికి రెగులర్ గా వస్తాను, అందుబాటులో ఉంటాను...

నల్లగొండ జిల్లా కేంద్రంలో విలువైన ప్రభుత్వ భూముల్లో పార్టీ ఆఫీస్ లు కడుతున్నారు...

మహాత్మాగాంధీ యూనివర్సిటీ భవనాలునా హయాంలోనే నిర్మాణాలు జరిగాయి...

వచ్చే ఎన్నికల్లో నల్లగొండ నియోజకవర్గం నుండే పోటీ చేస్తా.. ఎవరికి అనుమానాలు అవసరం లేదు...

నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చిన నల్లగొండ నియోజకవర్గ ప్రజలను మరవను, వారికి అందుబాటులో ఉంటా...

దళిత బంధు పథకాన్ని లబ్ధిదారులకు డ్రా తీసి ఇవ్వాలి.. అలా కాకుండా %ఱ=ూ% వాళ్లకు మాత్రమే దళిత బంధు ఇస్తే న్యాయ పోరాటం చేస్తాం...

ఢిల్లీలో హై పవర్ కమిటీలు చాలా వున్నాయి.. మంత్రి పదవికే రాజీనామా చేశా.. నాకు పదవులు ముఖ్యం కాదు.. పేదలు, కార్యకర్తలు నాకు ముఖ్యం

రాజకీయాలు మాట్లాడను..

ఎన్నికలకు నెల రోజుల ముందు రాజకీయాలు మాట్లాడతా

రెండు రాష్ట్రాలు కలపడం సాధ్యం కాదు..

సజ్జల వ్యాఖ్యలు సరైనవి కావు.

378 కోట్లతో రీటెండర్ వేపించి నాగార్జున సాగర్ హైవే పూర్తి చేయించా.

నల్గొండలో వెంకటేశ్వర కాలనీలో కాపాడిన 100కోట్ల స్థలంలో టిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ కట్టారు

గుడి ఉన్న చోట పార్టీ ఆఫీస్ కట్టారు..ఎమ్మెల్యే అయ్యాక పార్టీ ఆఫీస్ మార్పిస్తా...

వేల కోట్ల రూపాయలతో పలు ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించా.

సీఎం కెసిఆర్ నాలుగేళ్ల కింద దత్తత తీసుకున్న నల్గొండ నియోజకవర్గంలో ఏడాది లోగా పట్టణంలో 5 వేలు, గ్రామాల్లో 300ఇళ్ల చొప్పున డబుల్ బెడ్ రూం ఇళ్ళు నిర్మించాలి...

దత్తత అనే మాటకు అర్ధం తేవాలంటే పేదలకు అందరికి ఇళ్లు ఇవ్వాలి...

రోడ్లు వెడల్పు చేసి బొమ్మలు పెట్టడం కాదు అభివృద్ధి అంటే...

జనవరి నుంచి రెగ్యులర్ గా నల్గొండలో పర్యటిస్తా.

రాజకీయాల గురించి నెల ముందే చెబుతాను అని...తిరుమలలోనే చెప్పా...

ప్రస్తుతానికి అభివృద్ధి, సేవా కార్యక్రమాలే ముఖ్యం...

దళిత బంధు అర్హులైన అందరికి డ్రా తీసి ఇవ్వకుంటే ఆందోళన చేస్తాం.

టిఆర్ఎస్ నాయకులకే దళిత బంధు ఇస్తే కోర్టు ఆశ్రయిస్తా...

ఈ కమిటీలో నా పేరు లేకుంటే హై పవర్ కమిటీలో ఉండొచ్చు.... మంత్రి పదవిని వదిలేశా... నాకు పదవులు ముఖ్యం కాదు.

# లక్ష్మణ్ మృతి పార్టీకి లోటు

**- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**

దేవరకొండ డిసెంబర్ 11 వార్త మిర్రర్ :::::



దేవరకొండ మండలం మైనంపల్లి మాజీ సర్పంచ్ రమావత్ లక్ష్మణ్ నాయక్ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం శక్ర తండాలో లక్ష్మణ్ నాయక్ చిత్ర పటానికి పూల మాల వేసి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...లక్ష్మణ్ నాయక్ మృతి పార్టీకి లోటు అని ఆయన అన్నారు.అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించారు.ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహా, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, కౌన్సిలర్ వాడిత్య దేవేందర్,బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నేనావత్ శ్రీను,బోడ్డుపల్లి కృష్ణ,వాడిత్య డిప్ల నాయక్,మాచర్ల అంజయ్య,మోహన్ లాల్,సాగర్ లాల్,సిత్య,లచ్చిరం, మోతిలాల్, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన: చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి

గణపురం : వార్త మిర్రర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం కొత్తపల్లి గ్రామంలో మ్యాక్స్ ద్వారా కోనుగోలు కేంద్రం నిర్వాహకురాలు బొల్లం అరుణ భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి , భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య చేతుల మీదుగా ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కీర్తి రెడ్డి మాట్లాడుతూ. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యం దిగుమతిలో మిల్లర్లు కోతలు విధిస్తు రైతులను నడ్డి విరుస్తున్నారు. దీంతో రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సీఎం కేసీఆర్, స్థానిక శాసనసభ్యులు రమణారెడ్డి స్పందించి రైస్ మిల్లర్లతో సమావేశ నిర్వహించి కోతలు విధించకుండా చూడాలని, దీంతో అన్నదాతలకు ఎంతో మేలు జరుగుతుందని వారు హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రామచంద్ర రెడ్డి, గణపురం బిజెపి మండల అధ్యక్షులు జిట్టబోయిన సాంబయ్య, గణపురం ఎంపీటీసీ 2 కాల్యా సాగర్, ల్యాడల్లా సమ్మయ్య, బత్తిని కిషోర్ ,బత్తిని ప్రవీణ్, బొడిగ శివ, దండగుల అనిల్, జంజర్ల మధు, మచ్చిక శంకర్ ,ఓరుగంటి శంకర్, మచ్చిక శంకర్, రాజు, పబ్బా పరమేష్ గౌడ్, ప్రవీణ్, ఓద్దుల రాందాస్ , సిహెచ్ మల్లయ్య , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాంనుంతల సర్పంచ్ శ్రీను నాయక్ నూతన అభిరుచి టిఫిన్ సెంటర్ ప్రారంభం



### ప్రారంభించిన బి ఆర్ ఎస్ నాయకులు

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 11

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం రాంనుంతల గ్రామపంచాయతీ పరిధిలో శ్రీశైలం మరియు హైదరాబాద్ రహదారి మధ్యలో సర్పంచ్ శ్రీను నాయక్ నూతన అభిరుచి టిఫిన్ సెంటర్ ఓపెనింగ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు జడ్పిటిసి దశరథ్ నాయక్. పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా. ఆమనగల్ మున్సిపాలిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పత్యా నాయక్. ఎంపిటిసి దోనాదుల కుమార్. ఉప్పు రాములు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణ. చుక్క నిరంజన్ గౌడ్. బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి. మండల మైనార్టీ నాయకులు ఖలీల్. పిఎసిఎస్ డైరెక్టర్ ఎనుమల్ల రమేష్. రూపం వెంకటరెడ్డి. డైరెక్టర్ రమేష్ నాయక్. బి.ఆర్.ఎస్ పార్టీ విటాయిపల్లి నాయకులు రమేష్. టిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ ప్రెసిడెంట్ వడ్డే వెంకటేష్. బి ఆర్ ఎస్ పార్టీ మీడియా నాయకులు వడ్డేమోని శివకుమార్. మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ పూసల భాస్కర్. ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జంతుక అల్లాజీ. జి ఎస్ ఆర్ యువసేన నాయకులు సుమన్ నాయక్. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎల్లమల్ల గోపీచంద్



దేవరకొండ డిసెంబర్ 11 వార్త మిర్రర్ :

అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ

41వ రాష్ట్ర మహాసభలు 9,10,11 డిసెంబర్2022 జగిత్యాల లో జరుగుతున్న సందర్భంగా

రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జానారెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎల్లమల్ల గోపీచంద్ ఏక్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో

మాట్లాడుతూ నా మీద నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాధ్యతను అప్పగించిన తెలంగాణ రాష్ట్ర శాఖకు, నల్గొండ జిల్లా పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అధిష్టానం నాపై ఉంచిన నమ్మకంతో నిరంతరం విద్యార్థి సమస్యలకై జాతీయ సిద్ధాంతంలకు చివరి క్షణం వరకు పోరాడుతానని తెలియజేశారు.

## విద్యుత్ ఘాతకానికి నోరులేని జీవి బలీ



### రైతుకు కొండంత అండగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 11

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ గ్రామ ఉప సర్పంచ్ రామకృష్ణ పాడి పశువు విద్యుత్ ఘాతుకానికి గురై చనిపోవటం జరిగినది ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సంఘటన స్థలానికి చేరుకోని సంబంధిత అధికారులతో చారవాణిలో మాట్లాడి రైతును ఆదుకోవాలని చెప్పటం జరిగినది ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దశరథ్ నాయక్ సర్పంచ్ ఎల్ ఎన్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు పరమేశ్ కర్నాల్ పహాడ్ ఎంపిటిసి లచ్చిరాము నాయక్ టిఆర్ఎస్ నాయకులు జంగిర్ అలి బాలకృష్ణ మోత్యా నాయక్ రమేష్ పాండు నాయక్ బిక్య నాయక్ కృష్ణ గోపాల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి





**-అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచి :::**

**-రూ.93లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**-దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ :::**

**దేవరకొండ డిసెంబర్ 11 వార్త మిర్రర్ ::::**

టీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని అన్ని పట్టణాలు,గ్రామాలు ప్రగతి విప్లవం కొనసాగుతోందని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.దేవరకొండ పట్టణంలోని 8,20 వార్డులలో రూ.90లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు,7వ వార్డులో రూ.3లక్షలతో చేపడుతున్న డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు.ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో పట్టణాలకు మహర్దశ వచ్చిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలకుల చేతుల్లో గ్రామాలు, పట్టణాలు నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైనవి అని ఆయన అన్నారు. టీఆర్ఎస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అన్ని పట్టణాలలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మిస్తున్నారు,అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే ధృఢ సంకల్పంతో రైతు బంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు. ఈ రెండు పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.1,00,116 మేనమామ కట్నంగా ప్రభుత్వం అందజేస్తున్నదని చెప్పారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యంగులు, వృద్ధులకు, బీడీ కార్మికులకు ప్రభుత్వం పెన్షన్ 2016/- , 3016/- అందజేస్తున్నదని అన్నారు.ఈ ఎనిమిదిన్నర సంవత్సరాలలో ఎన్నో సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.24 గంటల కరెంట్, రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, పండించే పంటలకు మద్దతు ధర ఇస్తున్నారు అని ఆయన పేర్కొన్నారు.కనీవినీ ఎరుగని రీతిలో తెలంగాణ లో అభివృద్ధి సాదించుకున్నాం.దేశ సంపదను అన్ని రకాల వనరులను కొల్లగొడుతున్న బీజేపీ ని ఎదుర్కొనేందుకు జాతీయ రాజకీయాల్లో బిఆర్ఎస్ పార్టీని స్థాపించడం జరిగింది అని ఆయన తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేక తెలంగాణ కు హక్కుగా రావాల్సిన,ఇవ్వవలసిన నిధులు ఇవ్వకుండా కావాలని ఇబ్బందులు పెడుతున్నారు అని ఆయన తెలిపారు.సీఎం కేసీఆర్ దేశ రాజకీయాల్లో కీలక భూమిక పోషించాలి అని దేశ ప్రజలు అందరూ కోరుకుంటున్నారు అని ఆయన అన్నారు.

బీజేపీ నేతలు కక్ష్య సాదింపు చర్యలు చేస్తూ, కుట్రపూరితంగా ఆలోచిస్తూ వ్యక్తిగత విమర్శలు,దూషణలకు పాల్పడుతున్నారు అని ఆయన అన్నారు.జాతీయ రాజకీయాల్లో తెలంగాణ వాణిని, ఖ్యాతిని, వినిపించే విదంగా, తెలంగాణ గడ్డ గౌరవాన్ని నిలబెట్టేందుకు,ఢిల్లీలోని ఎర్రకోటపై గులాబీ జెండా ఎగురవేసే విదంగా ప్రయత్నం చేస్తున్నారు అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, వైస్ ఛైర్మన్ రహత్ అలీ,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, కౌన్సిలర్లు వాడిత్య దేవేందర్,నేతల భాగ్యలక్ష్మిశ్రీను,కొంఢ్ర మల్లీశ్వరిశ్రీశేలం,బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,బిఆర్ఎస్ నాయకులు నేనావత్ శ్రీను,పొన్నబోయిన సైదులు,బోడ్డుపల్లి కృష్ణ, తౌఫిక్ ఖాద్రీ,వాడిత్య డిప్ల నాయక్,ఇలియస్,పల్లెపు అశోక్,మాచర్ల అంజయ్య,కమిషనర్ వెంకటయ్య, ఏఈ రాజు తదితరులు పాల్గొన్నారు.

# జనగణనతో సంఘటిత శక్తిని ప్రదర్శిద్దాం

**తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్**

**యాదాద్రి వార్త మిర్రర్**

సగర సంఘం సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జిల్లా నాయకులకు సూచనలు చేశారు. రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది సగరులను రాష్ట్ర కమిటీలో సభ్యులుగా చేర్చి సంఘటితశక్తిని ప్రదర్శిద్దామని పిలుపునిచ్చారు. రాబోయే ఫిబ్రవరి నెలలో రాష్ట్ర రాజధాని హైదరాబాదులో లక్ష మందితో 'సగర గర్జన' పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించినట్లు ఆయన ప్రకటించారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సగరులు రాష్ట్ర సంఘంలో సభ్యులుగా చేరి సంఘాన్ని బలోపేతం చేయాలని తెలిపారు. త్వరలో జిల్లాల వారీగా బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. జిల్లా అధ్యక్షులు మిరపకాయల వెంకటేష్ సగర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, రాష్ట్ర సంఘం గౌరవ ముఖ్య సలహాదారులు ఆర్బి ఆంజనేయులు సగర, జిల్లా గౌరవాధ్యక్షులు రవి సగర, కోశాధికారి రవికుమార్ సగర, రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు సత్యనారాయణ సగర, జిల్లా గౌరవ సలహాదారులు ఆంజనేయులు సగర, లీగల్ అడ్వైజర్ రవిశంకర్ సగర, నాయకులు అజయ్ సగర తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ భారత రాష్ట్ర సమితి పార్టీ 'గుర్తింపు వచ్చాక మొట్టమొదటి సరిగా తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ భవనం శంకుస్థాపన చేపట్టడం పట్ల క్రైస్తవులు హర్షం

**ఉప్పల్ భగాయత్ లో తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ భవన్ కు శంకుస్థాపనలి**

**ముఖ్యమంత్రి కెసిఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన బిషప్ డా దుర్గం ప్రభాకర్**

**వార్త మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 11 సూర్యాపేట జిల్లా**



సూర్యాపేట పట్టణంలో ని 4 వ వార్డు ఖాసీంపేట నందు బేతెస్థ చర్చిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ కొరకు, జాతీయ భారత రాష్ట్ర సమితి పార్టీ కొరకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు అనంతరం తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకుడు, సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ మరియు సూర్యాపేట జిల్లా క్రైస్తవ సంక్షేమ సంఘం అధ్యక్షులు బిషప్. డా. దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి కె. సి. ఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ భవన్ 2ఎకరాల భూమి కేటాయించి, దాదాపు 10 కోట్ల రూపాయలతో నిర్మాణంనకు రేపు శంకుస్థాపన చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం చరిత్ర లో సుస్థిరంగా నిలిచిపోతుందని అన్నారు జాతీయ భారత రాష్ట్ర సమితి పార్టీ 'గుర్తింపు వచ్చాక మొట్టమొదటి సరిగా తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ భవనం శంకుస్థాపన చెపటటం పట్ల క్రైస్తవులు హర్షం వ్యక్తం చేస్తున్నారని,ఏ సి ఈ డయాసిస్ -ఇండియా మరియు తెలంగాణ రాష్ట్ర క్రైస్తవుల సంపూర్ణ మద్దతూ బిఆర్ యస్ కు ఎల్లవేళలా ఉంటుందనీ, క్రీస్మస్ పండుగ కు రాష్ట్ర ప్రజలకు గొప్ప కనుక అందించిన ఘనత సిఎం కెసిఆర్ దేనని క్రైస్తవ అభివృద్ధి దేశంలో జాతీయ బి ఆర్ యస్ పార్టీ తోనే సాధ్యం, ఇప్పటికే మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రము లోని 119నియోజకవర్గలలో ఒక్కోక్క నియోజకవర్గంనకు పేద క్రైస్తవులకు 1000 జతల బట్టల ప్యాక్ పంపిణి,మరియు 2 లక్షల రూపాయలు ప్రేమ విందు కార్యక్రమం నకు ప్రతి సంవత్సరం ఇస్తున్న భారత దేశంలో ఏకైక ముఖ్య మంత్రి కేసీఆర్ అనీ, క్రైస్తవ రాష్ట్రము అయినా నాగాలాండ్, ఇతర రాష్ట్ర లలో కూడా ఇలాంటి కార్యక్రమం లు లేవని,అన్ని మతాలకు, కులాలకు సమూచిత స్థానం కల్పించి భారత దేశం లౌకిక ప్రజాస్వామ్య దేశం అనీ మరొక సారి దేశ ప్రజలకు గుర్తు చేశారు. ఈ లాంటి మహా నాయకుడు "దేశ్ కీ నేత" భారత దేశానికి ప్రధానిగా ఉంటే దేశం మత కల్లోలలు లేకుండా, విద్య వైద్య రంగలలో వ్యాపారం లో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ముఖ్య మంత్రి ఆయురారోగ్య లతో నిండు నూరేళ్లు,యేసు క్రీస్తూ దయవలన దేశానికి రానున్న కాలం లో పేద,బడుగు, బలహీన వర్గాలకు, ఇంకా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని , ప్రతి ఒక్కరూ ప్రార్ధన చేయాలనీ పిలుపు నిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశానుసారం నిర్మాణం చేపట్టటం పట్ల రాష్ట్ర క్రైస్తవులు హార్షం వ్యక్తం చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి సారథ్యంలో లౌకిక ప్రజా స్వామ్య, సెక్యులర్ రాష్ట్ర గా దేశలోనే మొదటి స్థానంలో కులాలకు, మతాలకు అతీతంగా ముందుకు సాగుతుందని,హైదరాబాద్ లో క్రైస్తవ భవన్ నిర్మాణం కొఱకు మైనారిటీ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, క్రిస్టియన్ యంఎల్ సి డి. రాజేశ్వర్ రావు,తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్, మైనారిటీ కమిషన్ మెంబర్ శంకర్ లు ముఖ్య మంత్రి ద్రుష్టికి తీసుకెళ్లడానికి ఎంతో కృషి చేశారని వారికీ క్రైస్తవుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉమ్మడి నల్గొండ జిల్లా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి కొఱకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు అలాగే భారత రాష్ట్ర సమితి పార్టీ కొరకు ప్రత్యేక ప్రార్ధనలు చేసినారు. క్రైస్తవ భవన్ శంకుస్థాపన నకు 33 జిల్లాలనుండి తరలి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అబ్రాహాము, పేతురు, రాజు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## దళితబంధు కారు ను ప్రారంభించిన ఎమ్మెల్యే చల్లా...



**పరకాల : వార్త మిర్రర్**

పరకాల పట్టణానికి చెందిన బొచ్చు జితేందర్ కు దళిత బంధు పథకంలో భాగంగా మంజూరైన కారును ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హనుమకొండలోని ఆయన నివాసం వద్ద ప్రారంభించి స్వయంగా కారును నడిపారు. దళితబంధు పథకంతో దళితుల జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని అన్నారు.దళితబందు పతాకంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆసత్య ప్రచారలను ప్రజలు నమ్మ వద్దని ఎమ్మెల్యే చల్ల అన్నారు.

## తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ భవనం శంకుస్థాపన చేపట్టడం పట్ల క్రైస్తవులు హర్షం

**ముఖ్యమంత్రి కెసిఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన బిషప్ డా దుర్గం ప్రభాకర్**

**వార్త మిర్రర్ ప్రతినిధి సూర్యాపేట జిల్లా డిసెంబర్ 11**



KOPPULA ESHWAR
Minister for Scheduled Castes Development, Minority Welfare, Disabled Welfare & Senior Citizens Welfare, Government of Telangana.

Off : Room No. C3, 1st Floor, BRKR Bhavan, Adarsh Nagar, Hyderabad-63
T : 040 2345 1072, 040 2345 1073,
Res.: Quarter No.9, Minister Quarters, Road No. 12, Banjara Hills, Hyderabad - 34.
Res.: 040 29563134
E - mail : ministerforwelfare@gmail.com

**INVITATION**

Under the benign patronage of Sri K. Chandrasekhar Rao Garu, Hon'ble Chief Minister of Telangana State, it is decided to lay the Foundation stone for Construction of "**CHRISTIAN BHAVAN**" on Monday, date: 12th December 2022 at 11.30 AM at Uppal Bhagayath layout, Uppal, Hyderabad.

You are cordially invited to attend the auspicious occasion of "**Laying of Foundation Stone Programme**" and make it a grand success.

(KOPPULA ESHWAR)

సూర్యాపేట పట్టణంలో ని 4 వ వార్డు ఖాసీంపేట నందు బేతెస్థ చర్చిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ కొరకు, జాతీయ భారత రాష్ట్ర సమితి పార్టీ కొరకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు అనంతరం తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకుడు, సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ మరియు సూర్యాపేట జిల్లా క్రైస్తవ సంక్షేమ సంఘం అధ్యక్షులు బిషప్. డా. దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి కె. సి. ఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ భవన్ 2ఎకరాల భూమి కేటాయించి, దాదాపు 10 కోట్ల రూపాయలతో నిర్మాణంనకు రేపు శంకుస్థాపన చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం చరిత్ర లో సుస్థిరంగా నిలిచిపోతుందని అన్నారు జాతీయ భారత రాష్ట్ర సమితి పార్టీ 'గుర్తింపు వచ్చాక మొట్టమొదటి సరిగా తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ భవనం శంకుస్థాపన చెపటటం పట్ల క్రైస్తవులు హర్షం వ్యక్తం చేస్తున్నారని,ఏ సి ఈ డయాసిస్ -ఇండియా మరియు తెలంగాణ రాష్ట్ర క్రైస్తవుల సంపూర్ణ మద్దతూ బిఆర్ యస్ కు ఎల్లవేళలా ఉంటుందనీ, క్రీస్మస్ పండుగ కు రాష్ట్ర ప్రజలకు గొప్ప కనుక అందించిన ఘనత సిఎం కెసిఆర్ దేనని క్రైస్తవ అభివృద్ధి దేశంలో జాతీయ బి ఆర్ యస్ పార్టీ తోనే సాధ్యం, ఇప్పటికే మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రము లోని 119నియోజకవర్గలలో ఒక్కోక్క నియోజకవర్గంనకు పేద క్రైస్తవులకు 1000 జతల బట్టల ప్యాక్ పంపిణి,మరియు 2 లక్షల రూపాయలు ప్రేమ విందు కార్యక్రమం నకు ప్రతి సంవత్సరం ఇస్తున్న భారత దేశంలో ఏకైక ముఖ్య మంత్రి కేసీఆర్ అనీ, క్రైస్తవ రాష్ట్రము అయినా నాగాలాండ్, ఇతర రాష్ట్ర లలో కూడా ఇలాంటి కార్యక్రమం లు లేవని,అన్ని మతాలకు, కులాలకు సమూచిత స్థానం కల్పించి భారత దేశం లౌకిక ప్రజాస్వామ్య దేశం అనీ మరొక సారి దేశ ప్రజలకు గుర్తు చేశారు. ఈ లాంటి మహా నాయకుడు "దేశ్ కీ నేత" భారత దేశానికి ప్రధానిగా ఉంటే దేశం మత కల్లోలలు లేకుండా, విద్య వైద్య రంగలలో వ్యాపారం లో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ముఖ్య మంత్రి ఆయురారోగ్య లతో నిండు నూరేళ్లు,యేసు క్రీస్తూ దయవలన దేశానికి రానున్న కాలం లో పేద,బడుగు, బలహీన వర్గాలకు, ఇంకా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని , ప్రతి ఒక్కరూ ప్రార్ధన చేయాలనీ పిలుపు నిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశానుసారం నిర్మాణం చేపట్టటం పట్ల రాష్ట్ర క్రైస్తవులు హార్షం వ్యక్తం చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి సారథ్యంలో లౌకిక ప్రజా స్వామ్య, సెక్యులర్ రాష్ట్ర గా దేశలోనే మొదటి స్థానంలో కులాలకు, మతాలకు అతీతంగా ముందుకు సాగుతుందని,హైదరాబాద్ లో క్రైస్తవ భవన్ నిర్మాణం కొఱకు మైనారిటీ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, క్రిస్టియన్ యంఎల్ సి డి. రాజేశ్వర్ రావు,తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్, మైనారిటీ కమిషన్ మెంబర్ శంకర్ లు ముఖ్య మంత్రి ద్రుష్టికి తీసుకెళ్లడానికి ఎంతో కృషి చేశారని వారికీ క్రైస్తవుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉమ్మడి నల్గొండ జిల్లా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి కొఱకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు అలాగే భారత రాష్ట్ర సమితి పార్టీ కొరకు ప్రత్యేక ప్రార్ధనలు చేసినారు. క్రైస్తవ భవన్ శంకుస్థాపన నకు 33 జిల్లాలనుండి తరలి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అబ్రాహాము, పేతురు, రాజు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా రాంసింగ్ నాయక్

**దేవరకొండ డిసెంబర్ 11 వార్త మిర్రర్ ::::**



తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా దేవరకొండ మండలం కొర్రతండాకు చెందిన కొర్ర రాంసింగ్ నాయక్ నియమితులయ్యారు. శనివారం రాష్ట్ర అధ్యక్షుడు శివసేనరెడ్డి యూత్ కాంగ్రెస్ లో పలువురికి పదవులు అప్పగించినట్టు ప్రకటించగా అందులో రాంసింగ్ కు చోటు దక్కింది. కాగా రాంసింగ్ నియామకానికి సహకరించిన పీసీసీ చీఫ్ రేవంత్, శివసేన రెడ్డి, సురభి, కలీద్, మాజీ ఎమ్మెల్యే బాలునాయక్, లకు ఆదివారం కృతజ్ఞతలు తెలిపారు.

## పలు వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 11**



హైదరాబాద్లోని మన్నేగుడ బి ఎన్ ఆర్ కాన్వెన్షన్లో ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అనంతరం మదనపూర్ గేట్ సిద్ధాల దశరథ గార్డెన్లో పల్లెచెల్క తాండ బిచ్య నాయక్ కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



## దేవరకొండ శ్రీ అయ్యప్ప స్వామి 36వ మండల పూజ మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



దేవరకొండ డిసెంబర్ 11 వార్త మిర్రర్ :::::

దేవరకొండ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం నాడు అయ్యప్ప 36వ మండల పూజ మహోత్సవ పోస్టర్ రిలీజ్ కార్యక్రమం శ్రీ అయ్యప్ప స్వామి సేవ ట్రస్ట్ అధ్యక్షులు చిలువేరు చంద్రమౌళి గురు స్వామి ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గౌరవ అధ్యక్షులు చిలువేరు చంద్రమౌళి గురు స్వామి మాట్లాడుతూ ఈనెల 14, 15, 16 తేదీలలో జరగబోయే శ్రీ అయ్యప్ప స్వామి 36వ మండల పూజ కార్యక్రమంలో వేలాదిమంది ప్రజలు భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని అన్నారు ఈ కార్యక్రమంలో దేవరకొండ అయ్యప్పస్వామి సేవా ట్రస్ట్ అధ్యక్షులు పెండ్కెర్ నాగేశ్వరరావు గురుస్వామి ట్రస్ట్ సభ్యులు రాచమల్ల వెంకటేశ్వర్లు, గురు స్వామి కదారి తిరుపతయ్య యాదవ్ గురు స్వామి మారుపాకుల సురేష్ గౌడ్ గురుస్వామి,

పందిరి వెంకన్న గురు స్వామి, ఏర్వ కృష్ణయ్య,అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు....

## పరిశుభ్రత యే తమ ప్రధాన లక్ష్యం:కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి .

తుర్కయాంజల్, వార్త మిర్రర్:



తుర్కయంజాల్ పురపాలిక పరిశుభ్రత

తమ ప్రధాన ఏజండా అని పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తుర్కయాంజల్ మున్సిపల్ కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023 లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో పలు ఏర్పాట్లను సిబ్బందితో కలిసి తనిఖీ నిర్వహించారు .బ్రహ్మణ పల్లి గ్రామంలో డి ఆర్ సి సెంటర్ లో ఏర్పాట్లు, పబ్లిక్ టాయిలెట్ లో మరమ్మతులు తక్షణమే నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. పట్టణ పరిశుభ్రతకు ప్రజలంతా సహకరించాలని, పారిశుద్ధ సిబ్బంది తమ పని పట్ల శ్రద్ధ వహించాలని లేనిపక్షంలో క్రమశిక్షణ చర్యలు తప్పవన్నారు. శానిటేషన్ ఇన్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, పర్యావరణ ఇంజనీర్ హరీష్, జవాన్ లు మధు, అర్జున్, సుధాకర్ పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న పిఏసిఎస్ చైర్మెన్ గంప వెంకటేష్ గుప్తా



కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 11

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కర్తాల్ మండలం ముద్విన్ గ్రామం లో జరిగినటువంటి అయ్యప్ప స్వాములు ఇడి ముడి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉమ్మడి మహబూబ్ నగర్ డీసీసీబీ డైరెక్టర్ మరియు అమనగల్%ు%కడ్తాల్ మండలాల ప్యాక్స్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా మరియు కర్కాళఫడ్ ఎంపీటీసీ లచ్చిరామ్ నాయక్ గత 3 సంవత్సరాలు గా గంప లక్ష్మయ్య గుప్త చారిటల్ ట్రస్ట్ ద్వారా అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు..అందులో భాగంగా ఈ రోజు ముద్విన్ లో జరిగిన మహా పడి పూజాలో పాల్గొని తదనంథరమ్ స్వాములకు ఎల్లవేళల ఈ కార్యక్రమం కొనసాగిస్తామని హామీ ఇచ్చారు ఇది పార్టీలకు అతీతం అని చెప్పారు ఈ కార్యక్రమం లో గొల్ల జంగయ్య పుట్టి శ్రీ ను చల్ల రాఘవ రెడ్డి కరాటే మాస్టర్ సతీష్ పుటీ వెంకటయ్య మల్లేష్ రాములు రామచంద్రి గురు స్వామి సత్యం ఏకలవు నరసింహ మహేందర్ ఖుషి రమేష్ స్వాములు గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

## క్రిస్మస్ సెలబ్రేషన్స్ పోస్టర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



వార్త మిర్రర్ ప్రతినిధి

డిసెంబర్ 11 సూర్యాపేట జిల్లా

హుజూర్ నగర్

పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప కార్యాలయంలో ఆదివారం సాయంత్రం పెంతే కొస్తు దేవుని సంఘం వారు నిర్వహించు కృతజ్ఞత కూడిక క్రిస్మస్ సెలబ్రేషన్స్ పోస్టర్ ను

హుజూర్ నగర్

శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ఆవిష్కరించారు.. అనంతరం

ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ దేవుని కృపతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ క్రిస్మస్ వేడుకలను కుటుంబ సభ్యులతో ఘనంగా జరుపుకోవాలని, సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాతనే అన్ని పండుగలకు పూర్వం వచ్చిందని అన్నారు

ఈ కార్యక్రమంలో పాస్టర్ రవికాంత్, మేళ్లచెరువు సర్పంచ్ పందిళ్ళపల్లి శంకర్ రెడ్డి, సర్పంచ్ గల్లా సైదులు, పట్టణ యూత్ అధ్యక్షులు సోమ గాని ప్రదీప్, మధుసూదన్ రెడ్డి, సతీష్, తదితరులు పాల్గొన్నారు

## తెల్దేవరపల్లి లో మహా లక్ష్మమ్మ పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు





**ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలమార్చుకోవాలి**

**-దేవరకొండ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్**

చందంపేట డిసెంబర్ 11 వార్త మిర్రర్ :::::

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలమార్చుకోవాలి అని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం చందంపేట మండలం తెల్దేవరపల్లి గ్రామంలో మహాలక్ష్మమ్మ పండుగ సందర్భంగా దేవాలయంలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చింతనతో మానసిక ప్రశాంతత అని ఆయన అన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం దేవాలయ అభివృద్ధికి పెద్ద పీట వేసింది అని ఆయన అన్నారు.నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య,మాజీ అధ్యక్షుడు కేతవత్ లక్ష్మణ్ నాయక్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్, రమావత్ మోహన్ కృష్ణ,సర్పంచ్ పాపా నాయక్,కేతవత్ శంకర్ నాయక్,వేముల రాజు,బొద్దికురా మహాలక్ష్మీయ్య,బాలు నాయక్,బొంగరాల గణేష్,వాంకునవత్ బిక్కు,బోడ్డుపల్లి కృష్ణ,తరి గోవర్ధన్,వాడిత్య డిప్ల,రవి నాయక్,నున్నవత్ అభిషేక్,రమేష్,కుమార్,దినేష్,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులు





పెబ్బేర్ డిసెంబర్ 11. వార్త మిర్రర్ పెబ్బేరు ,,,,మండలం రాంపూర్ గ్రామంలో మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి. కార్యకర్తలు గులాబీ కండువా కప్పుకున్నారు.. మంత్రి నిరంజన్ రెడ్డి గారు నియోజకవర్గానికి చేస్తున్న అభివృద్ధిని చూసి తామంతా %దీ=ా% లో చేయడం జరిగింది.. టిఆర్ఎస్ కండువా కప్పుకున్న వారిలో సత్యనారాయణరెడ్డి. బోయ గోకారి. జక్కుల మన్యం. జక్కుల తిరుపతయ్య, వట్టిపల్లి శివారెడ్డి, వట్టిపల్లి భూపాల్ రెడ్డి, తో పాటు దాదాపు 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు మంత్రి నిరంజన్ రెడ్డి గారి సమక్షంలో టిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు... ఈ సందర్భంలో మంత్రి గారు మాట్లాడుతూ.. ప్రధానంగా రాంపురం లో ఉన్న డ్రైనేజ్ సమస్య, గ్రామ కంటానికి రోడ్లు తక్షణ పరిష్కారం కోసం. చేస్తానని హామీ ఇచ్చారు..

## రాచకొండ చరిత్రను విద్యార్థులకు చూపించాలి.

చౌటుప్పల్ వార్త మిర్రర్ :



చారిత్రక రాచకొండ నేపథ్యాన్ని నేటి విద్యార్థులకు చెప్పాల్సిన బాధ్యత అందరి పైన వున్నదని నలంద డిగ్రీ కళాశాల చైర్మన్ బత్తుల శంకర్ అన్నారు. నేడు నలంద డిగ్రీ కళాశాల %చీూు% యూనిట్ ఆధ్వర్యంలో " మన రాచకొండ మన చరిత్ర " పేరుతో రాచకొండ కోటను విద్యార్థులు సందర్శించారు.

ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు రాచకొండ రాజుల చరిత్రను ఆసక్తిగా తెలుసుకున్నారు. ఎక్కడో ఉన్న చరిత్రను తెలుసుకోవడం కంటే ముందు మన ప్రాంత చరిత్రను విద్యార్థులు తెలుసుకోవాలని అన్నారు. మరుగున పడుతున్న చరిత్రను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వల్లమల రాజశేఖర్, ప్రిన్సిపాల్ పోలు విష్ణు కుమార్, డైరెక్టర్ చిలువేరు దుర్గయ్య, వాలుగొండ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ కట్టెల లింగస్వామి, అధ్యాపకులు అంజయ్య, రాములు, నాగలక్ష్మి, రాజు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## 30 వరోజు అయ్యప్ప స్వాములకు అన్నదానం

చౌటుప్పల్ వార్త మిర్రర్:



శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో

నిత్యా అన్నదాన కార్యక్రమంలో భాగంగా

30 వరోజు అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన జక్కలి శ్రీశైలం యాదవ్ రమ్యశ్రీ దంపతులు అన్నదాన

కార్యక్రమం నిర్వహించారు వారికి అష్ట అయిశ్వర్యాలు అయిరు ఆరోగ్యాలు ప్రసాదించాలని అయ్యప్పస్వామిని మనసారా కోరుకుంటున్నాము

ఈ కార్యక్రమంలో గురుస్వాములు తొర్పునూరి నర్సింహ్మ గౌడ్ చెవగొని మహేష్ గౌడ్ కళ్లెం నాగరాజు గౌడ్ బత్తుల మల్లేష్ గౌడ్ జెల్లామురళి జోర్కే నగేష్ దేశగొని రాజు అల్లి కృష్ణ మరగొని గణేష్ పబ్బు శ్రీకాంత్ మేకల అనిల్ చెవగొని గణేష్ గౌడ్ సిలివేరు రాజు చింతల జగన్ చెరకు రాకేష్ గౌడ్ మార్గం శేఖర్ మీసాల శ్రీకాంత్ బొల్లు ప్రవీణ్ సన్నిదానం స్వాములు అన్నప్రసాదం స్వీకరిస్తున్న అయ్యప్పస్వామి మాలదారులు పాల్గొన్నారు.

## నూతన ఎమ్మార్పీఎస్ మండల కమిటీకి పిలుపు

**ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మల్లె పోగు మల్లేష్**

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 11



రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీకి నిర్మాణమునకు అందరూ హాజరు కావాలి ఆమనగల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మల్లేపోగు మల్లేష్, ఎమ్మార్పీఎస్ ఆమనగల్ మండల ఇన్చార్జి చంద్ర కిరణ్ గారి ఆధ్వర్యంలో ఈ నెల 13.11.2022 మంగళవారం నాడు లక్ష్మీనరసింహ గార్డెన్లో ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ వేయడం జరుగుతుంది. ఈ కమిటీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ కమిటీ వేయడం జరుగుతుంది. కాబట్టి ఆమనగల్లు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎంఈఎఫ్, ఎంఎంఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని మండల కమిటీలో భాగస్వాములు అయి ఉద్యమన్ని ముందుకు సాగాలని అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు వస్పుల సాయిలు, కృష్ణయ్య, విజయ చందర్, సత్తయ్య, రవి, దశరథ, సుదర్శన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాని పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేసిన రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 11



నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం నారాయణ పూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు తారసింగ్ నాయక్ తండ్రి రాంజ్య నాయక్ అనారోగ్యం తో మృతి చెందరు. ఈ విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి వారి భౌతిక గాయానికి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి 6000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో వెల్దండా సింగల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, తార సింగ్, శ్రీను నాయక్,మజ్జిలాల్, ధర్మ, గ్రామస్థులు పాల్గొన్నారు..

## పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఆమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి

అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 11



రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సిపాలిటీ పరిధి ఆమనగల్ మాజీ సర్పంచ్ గుజ్జరి పెద్దయ్య పరమపదించడంతో వారి భౌతిక కాయానికి పూలమాల ఏసి నివాళు లర్పించిన ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ నూతన ప్రధాన కార్యదర్శికి సన్మానం

చిట్యాల వార్తా మిర్రర్:



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నూతన ప్రధాన కార్యదర్శిగా

కొండేటి మల్లయ్య నియామకమై మొదటిసారిగా చిట్యాల లోని (డీ ఎస్ పి) ఆఫీస్ కి విచ్చేసిన సందర్భంగా ఆయనను పోకల దేవదాస్ నల్లగొండ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేడిశెట్టి ఉమా శంకర్, గార్లపాటి చంద్రశేఖర్, ముప్ప ముత్తిరెడ్డి, గంగారపు గణేష్, జిట్టా శ్రీకాంత్, నరేష్, రవి తదితరులు ఆయనను శాలువాతో సన్మానించారు

# రాష్ట్ర స్థాయిలో దేవరకొండ నియోజకవర్గ గిరిజన మహిళ ముద్దుబిడ్డ





## యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి గా జర్పుల లక్ష్మితిరుపతి నాయక్
## మహిళలు రాజకీయాల్లో ను రాణించాలి

**డిండి డిసెంబర్ 11 వార్త మిర్రర్ :**

మహిళా సాధికారతకు, మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఇస్తుందని నూతన యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ప్రతాప్ నగర్ గ్రామ సర్పంచ్ జర్పుల లక్ష్మీ తిరుపతి నాయక్ అన్నారు.. శనివారం నాడు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి జర్పుల లక్ష్మీ తిరుపతి నాయక్ ను ప్రకటించారు... ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నన్ను నమ్మి అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని , పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని, మహిళల హక్కుల కోసం పోరాడుతానని ఆమె తెలిపారు. మారుమూల ప్రాంతమైన వెనుకబడిన దేవరకొండ నియోజకవర్గం ఈ ప్రాంతం లో గిరిజన బిడ్డనైన నేను రాష్ట్రస్థాయి లో సేవలందించడానికి సహకరించిన దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు...

**- సర్పంచిగా ఎదిగిన ప్రస్థానం :**

జరుపుల లక్ష్మి విద్యార్హత డిగ్రీ పూర్తి చేశారు. ఆది నుండే సామాజిక కార్యక్రమాలలో డిండి మండలం ప్రతాప్ నగర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ (కాంగ్రెస్) గా 2019 జనవరి లో ఏన్నికైనారు.సర్పంచ్ గా కోనసాగుతు గ్రామములో సేవా కార్యక్రమాలు చేస్తు కరోన సమయంలో నిత్యావసర సరుకులు తన స్వంత ఖర్చుతో పంపిణీ చేశారు.విద్యార్థులకు తన వంతుగా ఆర్థిక సహాయం చేస్తు, బావి ప్రధాని రాహుల్ గాంధీ నృతనంగా దేశ వ్యాప్తంగా నిర్వహించిన యువజన కాంగ్రెస్ ఆన్‌లైన్ ఏలక్షన్లో పోటి చేసి నల్గొండ జిల్లా ఉపాధ్యక్షురాలు విజయం సాధించారు.



మండలంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవారు. ప్రతాప్ నగర్ గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పై చేసే దుష్ప్రచారాలను ఎప్పటికప్పుడు ఖండిస్తూ వారికి తీటైన సమాధానం గా నిలబడ్డారు...

**- మునుగోడు ఎన్నికల్లో జోరుగా ప్రచారం :**

ఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నిక లో జర్పుల లక్ష్మీ తిరుపతి నాయక్ ప్రచారం నిర్వహించారు. ఉప ఎన్నికల్లో భాగంగా మునుగోడు నియోజకవర్గంలో పలు గ్రామాల్లో పర్యటిస్తూ మహిళల బాగోగులు తెలుసుకుంటూ విస్తృతంగా ప్రచారం చేశారు. మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ అధిష్టానం ముఖ్య నేతల తో రేవంత్ రెడ్డి, శివసేనారెడ్డి,రేఖా నాయక్,సురభి, బాలు నాయక్ వివిధ నియోజకవర్గాలు చెందిన ముఖ్య నేతలతో ప్రచారం చేశారు. ఈ మునుగోడు ఎన్నికలలో ఆమె ప్రచార శైలిని గమనించిన ముఖ్య నేతలు కాంగ్రెస్ అధిష్టానానికి వివరించారు... దాదాపుగా మునుగోడు ఉప ఎన్నికల్లో నిత్యం ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ చేపట్టే కార్యక్రమాలను వివరించారు... అధిష్టానం తను చేసిన సేవలను గుర్తించి ఇంత మంచి బాధ్యతను అప్పగించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు...



**- కాంగ్రెస్ పార్టీ అందరినీ గుర్తిస్తుంది :**

నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం డిండి మండలం ప్రతాప్ నగర్ గ్రామానికి చెందిన గిరిజన బిడ్డ జర్పుల లక్ష్మీ తిరుపతి నాయక్. శనివారం నాడు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి గా గిరిజన బిడ్డను నియమించడం చాలా సంతోషకరమైన విషయం ఆమె అన్నారు. ఎక్కడో మారుమూల ప్రాంతమైన ప్రతాప్ నగర్ గిరిజన ముద్దుబిడ్డ లక్ష్మీ తిరుపతి నాయక్ రాష్ట్రస్థాయిలో పదవిని చేపట్టడం చాలా ఆనందదాయక విషయమని వారు తెలిపారు. నిత్యం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసేలా ఆలోచనలు అనుభవాలు ఉంటాయని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ నేతృత్వంలో పనిచేయడం చాలా గొప్ప విషయమని వారు తెలిపారు. మహిళలు రాజకీయాల్లో రాణించడం రాణించి నిలదుకోవడం, ప్రతి అంశాన్ని ఒక సవాలుగా స్వీకరించి వాటినీ అధిగమిస్తేనే మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉంటారని ఆమె తెలియజేశారు.. నేను చేసే ప్రతి పనిలో నన్ను ముందుండి నడిపిన నా జీవిత భాగస్వామికి నా కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు రుణపడి ఉంటానని ఆమె అన్నారు....

## వివాహ వేడుకలో పాల్గొన్న కిషన్ నాయక్



**దేవరకొండ డిసెంబర్ 11 వార్త మిర్రర్ ::::**

హైదరాబాద్ లోని ఫోర్ట్ గ్రాండ్ లో యన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూర్ వెంకట్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పిసిసి సభ్యులు అఖిల భారత ఆదివాసి జాతీయ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్.ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి చారకొండ వెంకటేష్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్ నాయక్, మల్లేష్, యన్ ఎస్ యు ఐ నాయకులు నేనావత్ రాజా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కీర్తి ప్రతిష్టలకు పేరు రాచకొండ రాజుల చరిత్ర




**రాచకొండ చరిత్రను విద్యార్థులకు చెప్పాల్సిన అవసరం ఉంది**
**నలంద డిగ్రీ కళాశాల చైర్మన్ బత్తుల శంకర్**

**సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్:**

చారిత్రక రాచకొండ నేపథ్యాన్ని నేటి విద్యార్థులకు చెప్పాల్సిన బాధ్యత అందరి పైన వున్నదని నలంద డిగ్రీ కళాశాల చైర్మన్ బత్తుల శంకర్ అన్నారు. ఆదివారం నలంద డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో " మన రాచకొండ మన చరిత్ర " పేరుతో రాచకొండ కోటను విద్యార్థులు సందర్శించారు.

ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు రాచకొండ రాజుల చరిత్రను ఆసక్తిగా తెలుసుకున్నారు. ఎక్కడో ఉన్న చరిత్రను తెలుసుకోవడం కంటే ముందు మన ప్రాంత చరిత్రను విద్యార్థులు తెలుసుకోవాలని అన్నారు. మరుగున పడుతున్న చరిత్రను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వల్లమల రాజశేఖర్, ప్రిన్సిపాల్ పోలు విష్ణు కుమార్, డైరెక్టర్ చిలువేరు దుర్గయ్య, వాలుగొండ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ కట్టెల లింగస్వామి, అధ్యాపకులు అంజయ్య, రాములు, నాగలక్ష్మి, రాజు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆగ్రో చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తిప్పన విజయ్ సింహ రెడ్డి



**పలువురి అభినందన**

**మిర్యాలగూడ వార్త మిర్రర్**

మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు, ప్రస్తుత జడ్పిటిసి తిప్పన విజయసింహారెడ్డి ఆదివారం తెలంగాణ రాష్ట ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా హైదరాబాదులోని నాంపల్లి, రెడ్ హిల్స్ లో గల ఆగ్రోస్ కార్యాలయంలో చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ ఒక రైతుగా, రైతు సంక్షేమం కోసం కృషి చేస్తానని అన్నారు. తనకు ఆగ్రో చైర్మన్ గా బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం శాలువ కప్పి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గౌరవ శ్రీ. గుంటకండ్ల జగదీష్ రెడ్డి రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లె రాజేశ్వర్ రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, శాసన సభ్యులు మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు , రవీంద్ర నాయక్, నోముల భగత్, శానంపూడి సైదిరెడ్డి, కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి , గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, గాదరి కిషోర్, ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి, జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్, నల్లమోతు సిద్ధార్థ, మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, జడ్పిటిసిలు ఎంపీటీసీలు, సర్పంచులు పలువురు ఆగ్రోస్ చైర్మన్ కు అభినందనలు తెలిపారు.

## గొల్ల కురుమలు బిఆర్ఎస్ కు మద్దతిచ్చి మన కులాలని జాతీయస్థాయిలో అభివృద్ధి పరుచుకోవాలి

**గొల్ల కురుమ యువ చైతన్య ప్రధాన కార్యదర్శి ర్యాకల శ్రీనివాస్**

**యాదాద్రి వార్త మిర్రర్**



తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో గొల్ల కురుమలకు అందిస్తున్న గొర్ల పంపిణీ కార్యక్రమాన్ని జాతీయస్థాయిలో మన గొల్ల కురుమలకు సంక్షేమ పథకాలు అందాలంటే గొల్ల కురుమలు బిఆర్ఎస్ పార్టీనీ బలపర్చాలని అన్నారు ర్యాకల శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీని జాతీయస్థాయిలో అగ్రస్థానంలో నిలిపి కేసీఆర్ నీ ప్రధానిగా చూడాలని రాష్ట్ర ప్రజల భారత ప్రజల స్వప్నమని అన్నారు

## మున్సిపల్ మాజీ చైర్మన్ జక్కుల వెంకయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి



**వార్త మిర్రర్ ప్రతినిధిడిసెంబర్ 11 హుజూర్ నగర్**

హుజూర్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఇటీవలే గుండె శాసన చికిత్స చేసుకున్న విషయం తెలుసుకున్న ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు ఎలాంటి ఆలోచనలు లేకుండా ప్రశాంతంగా ఎక్కువ విశ్రాంతి తీసుకోవాలని ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి

జక్కుల వెంకయ్యకు తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఆరోగ్య పరిస్థితి విషయాలను అడిగి తెలుసుకున్నారు

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు కోతి సంపత్ రెడ్డి జక్కుల వీరయ్య చంద్రశేఖర్ వేముల నాగరాజు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## మహేశ్వరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి షాక్



**రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్...**

మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 70 మంది కాంగ్రెస్ వాదులు మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు ముఖ్యంగా స్వర్ణకంటి సంజీవ బహదూర్ గూడెం మహేందర్ ఇప్పుడు మహేశ్వరం తెరాస అధ్యక్షులు దుడ్డ కృష్ణ యాదవ్ వైస్ ఎంపీపీ సునీత అందినాయక్ అంబయ్య యాదవ్ పార్టీ సీనియర్ నాయకులు కర్రల చంద్రయ్య, మునగపాటి నవీన్ మినస్ పటేల్ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అదిల్ అలి శ్రీనివాస్ రెడ్డి సోషల్ మీడియా ప్రతినిధి ప్రభాకర్ పోల్కం బాలయ్య, పయ్యల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆర్థిక సాయం

**తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 11**



తలకొండపల్లి మండలం పరిధిలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన మ్యకల సత్యమ్మ వృద్ధాప్యంతో బాధపడుతూ నిన్న సాయంత్రం మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న వెంకటేష్ మిత్రమండలి సభ్యులు తడిసిన ప్రదీప్ రెడ్డి ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల్ వెంకటేష్ ఉప్పలచారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతురాలి కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పెంటమ్మ కుమారుడు రామస్వామి, శ్రీశైలం బోదాసు సత్యనారాయణ బండారి వెంకటయ్య మల్లయ్య జంగయ్య యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ గుడి నిర్మాణానికి పూజ నిర్వహించిన సీ ఎల్ శ్రీనివాస్ యాదవ్



**తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 11**

తలకొండపల్లి మండలం వెల్జల్ గ్రామపంచాయితీ చెన్నంపల్లి గ్రామంలో పోచమ్మ గుడి నిర్మానికి భూమి పూజ చేసిన బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, లక్ష్మీ నారాయణ గౌడ్, దశరథం యాదవ్,మస్క వెంకటయ్య,పెంటయ్య గౌడ్,జంగయ్య ,కృష్ణయ్య, రామచంద్రయ్య,చెన్నయ్య,ఆంజనేయులు,శేఖర్,అంతయ్య,రవి,శ్రీశైలం, సాయి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ కు గురై ఆవు మృతి

**కల్వకుర్తి, వార్త మిర్రర్ .**



ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై ఆవు మృతి చెందిన సంఘటన యంగంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు , బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం... నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం యంగంపల్లి గ్రామానికి చెందిన రైతు సందడి మనోహర్ రెడ్డి (55), తన వ్యవసాయ పొలంలో ఆవు ను మేపుతుండగా, ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ దగ్గరున్న ఎర్త్ వైర్ కు ఆవు తాకడంతో విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే గేదె మృతి చెందినట్లు రైతు సందడి మనోహర్ రెడ్డి తెలిపారు. పాడిన నమ్ముకుని జీవనాధారం వెళ్లదీస్తున్న మాకు ఆవు మృతి చెందడంతో ఆర్థిక భారం మరింత ఎక్కువ అయ్యేందన్నరు. దీంతో ఏం చేయాలో పాలుపోవడం లేదని ఆయన వాపోయారు .తనకు న్యాయం చేయాలని విద్యుత్ అధికారులను, ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నారు. వ్యవసాయ పొలాల్లో ప్రమాదకరంగా ఉన్న ఎర్త్ వైర్ లను తొలగించాలని, అలాగే ట్రాన్స్ఫార్మర్లకు కంచె ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.